303576

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS



ఆంధ్రపత్రిక



FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం ✻✻✻ విజయవాడ సోమవారం 21-12-1970 Regd. No. 506 THE ANDHRA PATRIKA సం॥ 57 సంచిక 257 6 పుటలు 12 పైసలు

బీహార్‌లో రాష్ట్రపతి జోక్యానికి

పార్లమెంటు ప్రతిపక్ష నాయకుల విజ్ఞప్తి

సంయుక్త విధాయక దళ ప్రభుత్వం ఏర్పాటులో ఆలస్యం జరుగుతున్నట్టు ఆరోపణ

బీహార్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో ఆలస్యం చేస్తున్న సంయుక్త విధాయక్ దళ్ నాయకుని అవ్యవస్థకు చోటిచ్చి, ఈ సమయంలో రాజ్యాంగాన్ని మన్నించేటట్లు చూడవలసిందిగా రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని కోరుతూ పార్లమెంటులోని ప్రతిపక్ష నాయకులు ఒక సేదు టెలిగ్రాం పంపారు.

గతంలో అనుభవాన్ని బట్టి యీ విషయంలో ఆలస్యం జరిగితే తీవ్రమైన అనుమానాలు రాగలవని పేర్కొన్నారు.

ఈ టెలిగ్రాంపై డాక్టర్ రామ్ సుభగ్ సింగ్, ఎస్. ఎస్. మిశ్రా, అతల్ బిహారీ వాజపేయీ, రామ్ సేవక్ యాదవ్, జస్వంతభాయ్ పటేల్, ఎం.ఆర్. మసాని, ప్రకాష్ వీరశాస్త్రి, పి. వెంకట సుబ్బయ్య, ఎస్. డి. మిశ్రా, పీతాంబర్‌దాస్, సుందర్‌సింగ్ భండారి, జి. మురహరి సంతకాలు చేశారు.

వీరు బీహార్ గవర్నర్ శ్రీ నిత్యానంద కనుంగోకు సంప్రదింపులు జరపవలసిందిగా టెలిగ్రాంలో కోరారు. ప్రత్యామ్నాయం, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే వారు దళ్ నాయకుడేనని, యీ విషయంలో రాజ్యాంగాన్ని, పార్లమెంటరీ విధానాలను అనుసరించవలసిందనీ కోరారు.

కొత్త ప్రభుత్వం ఏర్పాటు విషయంలో జరుగుతున్న జాప్యానికి ప్రతిపక్ష నాయకులు ఆశ్చర్యాన్ని, ఆందోళన వ్యక్తం చేశారు.

తరువాత శ్రీ శాస్త్రీతో 169 మంది సభ్యులు మద్దతు

అనంతరం శ్రీ లిమాయే పత్రికల వారితో మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి సంయుక్త విధాయక్ దళ్ నాయకులు, అఖిల భారత సంయుక్త సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు, శాసన సభ్యుడు అయిన శ్రీ కర్పూరీ ఠాకూర్‌ను గవర్నర్ ఇప్పుడు ఆహ్వానించవచ్చునని చెప్పారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటులో ఇక ఎంత మాత్రం ఆలస్యం జరగరాదని ఆయన అన్నారు.

శ్రీ కర్పూరీ ఠాకూర్‌ను సంయుక్త విధాయక్ దళ్ నాయకుడుగా తమ పార్టీ నియమించినట్లు రాష్ట్ర శాసన సభ ఎస్. ఎస్. పి. పార్టీ కార్యదర్శి శ్రీ చతుర్భుజ ప్రసాద్ సింగ్, ప్రధాన పనేతక్ శ్రీ తులసీసింగ్ గవర్నర్ శ్రీ నిత్యానంద కనుంగోకు తెలిపారు.

శ్రీ ఠాకూర్‌ను నియమిస్తూ ఎస్. ఎస్. పి. చేసిన తీర్మానం వకలును యీ రోజు ఉదయం వీరు గవర్నర్‌కు తెలియజేశారు.

దళ్ నాయకుని నియమించే అధికారాన్ని దళంలోని ప్రధాన పక్షమైన ఎస్. ఎస్. పి.కి దళ్ ఇచ్చినట్లు విన్న సంస్థా కాంగ్రెస్, జన సంఘం నాయకులు గవర్నర్‌కు చెప్పారు.

ఈ విషయమై ఎస్. ఎస్. పి. తీర్మానాన్ని చూపవలసినదిగా గవర్నర్ కోరినట్లు తెలుస్తోంది.

మధ్యంతర ఎన్నికలు జరిగే అవకాశం

వాయిదా ఎన్నికల వాయిదాపై పరిశీలకుల అభిప్రాయం

న్యూఢిల్లీ, డిసెంబరు 20 : ఈ నెలలోనే జరగవలసివున్న కొత్త కాంగ్రెస్ పార్టీ ఎన్నికలను కార్యవర్గం నాయిదా వేయడం కారణం మధ్యంతర ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడానికి అవకాశాలు లేకుండా చేయడమేనని రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు.

పార్టీ ఎన్నికలను వాయిదా వేయాలని కార్యవర్గంలో మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా సూచన చేశారని తెలుస్తోంది. ఈ విషయమై ఆయన తమ పార్టీ సహచరులతో కొద్ది రోజులుగా సంప్రదింపులు జరుపుతున్నారు.

కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న కొందరు ఇంటవరకు జరిగిన సన్నాహాలను వివరించి, మరి కొంత వ్యవధికావాలని చెప్పారు.

సార్వత్రికఎన్నికలు సమీపిస్తున్న సమయంలో పార్టీ ఎన్నికలు జరిగితే, పార్టీ కొంత దెబ్బతిని వస్తుందని భావించడం కూడా జరిగింది.

ఎన్నికల వాయిదాను వ్యతిరేకించిన వారిలో హర్యానా ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్, శ్రీమతి నందినీ శతపథి శ్రీ చంద్రశేఖర్ యాదవ్ ప్రభృతులు ఉన్నారు.

మంత్రివర్గ సమావేశం వాయిదా

నేడు జరగవలసిన కేంద్ర మంత్రివర్గ సమావేశాన్ని వాయిదా వేశారు.

కొన్ని సమస్యలపై ఈ మంత్రివర్గ సమావేశంలో చర్చించవలసి ఉంది. ఈ వారంలో మామూలుగా జరిగే మంత్రివర్గ సమావేశంలో ఈ విషయాలపై పరిశీలించవచ్చు.

గినీపై దండయాత్రకు పోర్చుగల్ సన్నాహం

సమితి జోక్యానికి విజ్ఞప్తి

అబిడ్జాన్, డిసెంబర్ 20 : తమ దేశంపై దాడి జరపడానికి పోర్చుగీస్‌గినీ సన్నాహాలుచేస్తున్నదని, అందుచేత సమితి జోక్యం చేసుకుని వెంటనే తగు చర్యలు గైకొనాలని గినీ అధ్యక్షుడు సెకుటూరే సమితి ప్రధాన కార్యదర్శి ఉ థాంట్‌కు విజ్ఞప్తి చేశారు.

గినీ ప్రదేశాన్ని సమగ్రతకు, సార్వభౌమత్వానికి తీవ్రమైన ముప్పు వాటిల్లిన విషయాన్ని భద్రతా మండలికి, సమితి సభ్యులకు తెలియపరచాలని ఆయన కోరారు.

పోర్చుగీస్ గినీసేనలు తమ దేశ సరిహద్దులలో సమీకృతమైనవని తమ గగన పరిధిని శత్రు విమానాలు నిరంతరం ఉల్లంఘిస్తున్నవని సెకుటూరే, ఉ థాంట్‌కు పంపిన టెలిగ్రామ్‌లో తెలియజేశారు.

గినీ విమానాశ్రయాలను వశపరుచుకుని, కొనాక్రి, తదితర పట్టణాలపై దాడి చేయాలన్న లక్ష్యంతో పోర్చుగీస్ గినీ ప్రభుత్వం ఈ సైనికచర్యలు జరుపుతున్నదని ఆయన పేర్కొన్నారు.

ఉ థాంట్ పరిశీలన

గినీకి దాడి ప్రమాదం ఏర్పడినట్లు అధ్యక్షుడు అహ్మద్‌సెకుటూరే పంపిన వర్తమానాన్ని సమితి ప్రధాన కార్యదర్శి ఉ థాంట్ పరిశీలిస్తున్నారని సమితి ప్రతినిధి ఒకరు న్యూయార్క్‌లో నిన్న పత్రికల వారితో చెప్పారు.

కుటుంబంలో కనీసం ఒకరికైనా ఉద్యోగం

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచన : జహీరాబాదులో చక్కెర మిల్లుకు శంకుస్థాపన

హైదరాబాద్, డిశంబరు 20: తెలంగాణాలోని వెనుకబడిన జిల్లాలో పెద్ద పరిశ్రమ నెలకొంటున్నందుకు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సంతృప్తిని వ్యక్తపరచారు. జహీరాబాద్ వద్ద నిజాం చక్కెర మిల్లు మూడవ యూనిట్‌కు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు శంకుస్థాపనచేశారు.

ఫ్యాక్టరీలో ప్రభుత్వ వాటాను పెంపొందించడానికి గల అవకాశాలను పరిశీలించవలసిందిగా నిజాం చక్కెర మిల్లు డైరెక్టర్లను ఆయన కోరారు. ప్రస్తుతం నిజాం చక్కెర మిల్లులో ప్రభుత్వ వాటాలు 70 శాతం ఉన్నాయి. ఆ ప్రాంతం ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుదలకు యిలాంటివి నెలకొల్పడం విషయమై ముఖ్యమంత్రి గట్టిగా చెప్పారు.

ప్రస్తుతం ప్రగతి పథంలో ఉన్న జిల్లాను అభివృద్ధి పరచడానికి మనం గట్టిగా పని చేయాలని ఆయన చెప్పారు.

కుటుంబంలో కనీసం ఒకరికయినా ఉద్యోగం రావాలని అన్నారు. కొత్త ఫ్యాక్టరీలో ఆ జిల్లా వారికే ఉద్యోగం యివ్వడానికి ప్రయత్నించాలన్నారు.

జహీరాబాద్ పట్టణానికి మంచి నీటి సప్లయి పథకానికి ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. రు 9.22 లక్షల వ్యయంతో మంచి నీటి సరఫరా ఏర్పాటు చేయడం జరిగింది.

ముఖ్యమంత్రిని ఊరేగించారు. బ్రహ్మానందరెడ్డి జిందాబాద్ అని నినాదాలు చేశారు. దారి పొడవునా గ్రామీణులు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం చెప్పారు.

———:o:———

ధన్‌బాద్, డిసెంబరు 20:హజారీబాగ్‌లోని ఒక బొగ్గు గనిలో రెండువర్గాల కార్మికుల మధ్య బుధవారంనాడుసంభవించిన సంఘర్షణఫలితంగా గని సిబ్బంది ప్రధానాధికారి మరణించారు. ఒక మేజర్స్టేటు, ఒక పోలీసు ఇన్‌స్పెక్టరు సహా నలుగురు గాయపడ్డారు.

సిబ్బంది ప్రధానాధికారి శ్రీ కె. ఎన్. సిన్హాకు ముందు ఒక బాణం తగిలింది. ఆ తరువాత రాళ్ల దెబ్బలు తగిలాయి. ఆయన అక్కడికక్కడే మరణించారు.

ప్రదేశ్ కాంగ్రెసు సంఘం ఎన్నికలు

రిటర్నింగ్ అధికారిచే కార్యక్రమం ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 20: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘం ఎన్నికల కార్యక్రమాన్ని ప్రదేశ్ రిటర్నింగ్ అధికారి శ్రీ ఆర్. నారాయణరెడ్డి నేడు ప్రకటించారు.

ఎన్నికల కార్యక్రమం: యూనిట్స్ సభ్యుల ఎన్నిక: 1970 డిశంబరు 31 ఉదయం పది గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు నామినేషన్లు. సాయంత్రం 3—30గం.ల నుండి 5 గం.ల వరకు పరిశీలన. 1971 జనవరి మొదటి తేదీ ఉదయం పది గంటల నుండి మూడు గంటల వరకు ఉపసంహరణ. సాయంత్రం అయిదు గంటలకు ఖరారు నామినేషన్ల జాబితా వెల్లడి. 1971 జనవరి రెండవ తేదీ ఉదయం పది గంటల నుంచి పోటీ వుంటే పోలింగ్ (చేతులుఎత్తడం ద్వారా) లెక్కింపు ఫలితాల ప్రకటన.

1971 జనవరి ఆరవ తేదీన ఉదయం పది గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు డి. సి.సి. సభ్యుల ఎన్నికకు నామినేషన్లు. సాయంత్రం అయిదు గంటలకు నామినేషన్ల పరిశీలన. సక్రమమైన నామినేషన్ల జాబితా ప్రకటన. జనవరి 7: పోటీ ఉంటే ఉదయం 10 గం.ల నుండి రెండు గంటల వరకు పోలింగ్. మూడు గంటల వరకు లెక్కింపు. ఫలితాల ప్రకటన. 3—30 గం.ల నుండి 5 గం.ల వరకు బ్లాకు కాంగ్రెస్ కార్యవర్గం, పట్టణ కాంగ్రెసు కార్యవర్గాల ఎన్నిక.

పి. సి.సి సభ్యుల ఎన్నిక 1971 జనవరి 8 ఉదయం 10 గం.ల నుండి సాయంత్రం 5 గం.ల వరకు డి. సి. సి. ప్రధాన కార్యాలయం వద్ద నామినేషన్ల డి. ఆర్.ఒ.ల చే స్వీకరణ. 3—30 గం.ల నుండి 5 గం.ల వరకు పరిశీలన. 1971 జనవరి 9వ తేదీన ఉదయం 10 గం.ల నుండి మూడు గం.ల వరకు ఉపసంహరణ. సాయంత్రం అయిదు గంటలకు నామినేషన్ల తుది జాబితా ప్రకటన. 1971 జనవరి 10వ తేదీన పోటీ ఉన్న సందర్భంలో ఉదయం పది గంటల నుండి రెండు గంటల వరకు జిల్లా రిటర్నింగ్ అధికారులు నిర్దేశించిన ప్రదేశాలలో పోలింగ్. సాయంత్రం మూడు గంటలకు లెక్కింపు. ఫలితాల ప్రకటన.

1971 జనవరి 17న జిల్లా కాంగ్రెసు సంఘాల కార్యవర్గం ఎన్నికలు. వివిధ జిల్లా కాంగ్రెసు కార్యవర్గ సంఘాల ఎన్నిక కోసం [illegible] సమావేశం.

సిటీబస్సు ప్రమాదం: ఒక బాలుని మరణం

విజయవాడ, డిసెంబరు 20 : ఈ ఉదయం సుమారు 11 గంటలకు లుక్కడ గాంధి నగరంలో స్కూళ్ళు సమీపంలో జరిగిన సిటీ బస్సు ప్రమాదంలో ఒక బాలుడు మరణించాడు.

సైకిల్ వెనుక కూర్చొని యీ బాలుడు పోతున్నాడని, సిటిబస్సుకు, సైకిల్ డీ కొట్టుకున్న ఫలితంగా సైకిల్ త్రొక్కుతున్న వ్యక్తి కొంచెం దూరంగా పడిపోయి స్వల్ప గాయాలకు గురైనాడు. వెనక కూర్చున్న బాలుడు అక్కడే పడిపోయి మరణించాడని చెప్పబడుతోంది.

తలిచేతి బిడ

సివంగి అపహరణ

ఫటేపూర్, డిసెంబర్ 20 : దీపక్‌పూరు గ్రామంలో ఒక సివంగి ప్రవేశించి ఒక తల్లి చేతులో వున్న 3 సంవత్సరాల పసిపిల్లను నోట కరుచుకుని పారిపోయింది. గ్రామస్థులు ఆ శివంగిని తరిమివేశారుగాని పిల్లసమాత్రం రక్షించలేకపోయ్యారని ఆలస్యంగా అందిన వార్తల వలన తెలిసింది.

ఫటేపూర్ జిల్లాలో ఇటీవల సివంగుల బెడద ఎక్కువగా వున్నట్లు వార్తలు వస్తున్నాయి.

భారత ప్రధాన న్యాయమూర్తిగా న్యాయమూర్తి శ్రీ జె. సి. షా ప్రమాణ స్వీకారం చేశారు. ఉప రాష్ట్రపతి శ్రీ జి. ఎస్. పాఠక్ రాష్ట్రపతి భవనంలో గురువారంనాడు ప్రమాణ స్వీకారం చేయించారు.

సంకీర్ణ ప్రభుత్వం విస్తరణ

మార్పులు చేయడం

శ్రీ ఎన్.జి. రంగా పక్షీకరణ : శ్రీమతి గాంధి ప్రభుత్వ విధానాలపై నిశిత విమర్శ

విజయవాడ, డిసెంబరు 20: రష్యాసంబంధం [illegible] ఆ పార్టీ అంగీకరించటం గాని జరగటంలేదని అయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పద్ధతుల ప్రకారం ఆ పార్టీలతో కలిసి సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేయవచ్చు కదా అన్నారు.

ఈ సందర్భంలో పూర్వ పరిస్థితులను వివరిస్తూ [illegible] రంగా 12 సంవత్సరాల క్రితం శ్రీ రాజాజీ మరియు రాజకీయాలలోకి లాగ [illegible] నికి అంగీకరించినప్పుడు అవి [illegible] ఉంచినప్పుడు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకో గల బలం గల ప్రతిపక్షం ఏర్పడకోవచ్చునని ఆశ కలిగిందని అయితే అది ఆశమాత్రంగా యితర ప్రజాస్వామ్య పక్షాల సహకారాన్ని ఆపేక్షించటం జరగలేదన్నారు. ఆ సారిపాటు జరగటం వల్లనే యింత వరకు ప్రతిపక్షాలు బలం పుంజుకో లేక పోయాయన్నారు.

ఈ దేశంలో కేవలం రెండు పార్టీలు మాత్రమే ఉండటానికి వీలులేదన్నారు. కమ్యూనిస్టు పార్టీ సంఘటితమైన బలీయమైన పార్టీగా ఉండనే ఉంది. దాన్ని కాదనటానికి వీలులేదు. ప్రస్తుతం జనసంఘం బలాన్ని కూడా ఎవరు తక్కువ అంచనా వేయ [illegible] నికి వీలులేదు. సంస్థా కాంగ్రెసు, స్వతంత్ర పార్టీ లున్నాయి. కాబట్టి ఏదో ఒక రకమైన సంకీర్ణ ప్రభుత్వం యీ దేశంలో అనివార్యమన్నారు. దీన్ని గుర్తించి శ్రీమతి ఇందిరాగాంధి కమ్యూనిస్టు, డి. యం. కె. పార్టీలతో దొంగ చాటున వ్యవహారం కాక సక్రమ ప్రజాస్వామ్య వ్యవహారంలో రాజకీయ పొత్తు పెట్టుకొని సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు చేయవలసిందిగా శ్రీ రంగా కోరారు. కాని శ్రీమతి ఇందిరాగాంధి ఆ పని చేయటానికి అంగీకరించక రాష్ట్ర ప్రభుత్వాలను కూడా అవినీతిపాలుచేసి విచ్ఛిన్నం చేయాలని కృషి చేస్తోందని ఆరోపించారు.

శంతో యిప్పుడు యీ అస్తవ్యస్త పరిస్థితి ఏర్పడిందని ప్రజలు కూడా మూకుమ్మడిగా అదే పరిస్థితిలో ఉన్నారని ఆయన స్పష్టం చేశారు.

శ్రీ రంగా అనేక ప్రశ్నలకు సమాధానం చెప్పారు.

గ్రాండు అలయన్సు ద్వారా జాతీయ ప్రభుత్వం ఏర్పడ గలదా ? అన్న ప్రశ్నకు ఆ ఉద్దేశంతోనే తాము ఎంతో కాలంగా కృషి చేస్తున్నామన్నారు.

కాలం రాకముందే వివాహం అని పత్రికలు ముందుగానే ప్రకటించటంవల్ల అటువంటి ఏర్పాటే యింకా జరగలేదని అన్నారు.

మధ్యంతర ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయి అన్న దానికి అది ఒక్కరికి తప్ప మరెవ్వరికీ తెలియదు. ఆమె మనస్సు కూడా స్థిరంగా లేదన్నారు.

ఇందిరాగాంధి ప్రభుత్వాన్ని దించటం తప్ప మరేమి కార్యక్రమం లేదా ? అన్న మరో ప్రశ్నకు అక్రమ ప్రభుత్వం అక్రమ పంథాలు కొనసాగిస్తుంటే తప్పుడు ఉత్తర్వులు జారీ చేస్తూ న్యాయ స్థానంచేత పనికిరాని ప్రభుత్వం అని ఋజువైనప్పుడు ఆ ప్రభుత్వాన్ని నెలలో తొలగించవద్దా ? అని తిరుగు ప్రశ్న వేశారు.

రాజభరణాలు ఎందుకు ఎదిరిస్తున్నారన్న ప్రశ్నకు మాట కోసమే అన్నారు. మనస్యులో తమ మాటమ నిలుపుకోక పోతే పెద్దమనుషులుగా నెలామణీ కారుకదా అటువంటప్పుడు ప్రభుత్వం చేసుకున్న కంట్రాక్టులు, రాజ్యాంగంలో మార్చిన హక్కులను [illegible] 600 [illegible] లను నిలిపివేసుకొని, సమైక్య సమగ్రభారత దేశం ఏర్పాటు చేసుకోనటం సామాన్యమైన సులభమైన విషయం కాదన్నారు. ప్రతి సంస్థానం ఒక స్వతంత్ర రాజ్యంగా సైనిక బలాన్ని సమకూర్చుకోవానికి బ్రిటిషు వారితో ఏర్పాటు చేసుకుంటున్న సమయంలో సర్దార్ పటేల్ యీ ఘనతర కార్యం సాధించారని అందువల్ల నాలుగు కోట్ల రూపాయలు ఇస్తామని అంగీకరించటం తప్పట్లేదన్నారు. ఎల్లకాలం అలా యిస్తామని కాదని ఎప్పటి పరిస్థితుల పట్టి అప్పటికప్పుడు నిర్ణయం చేస్తామని చెప్పటం జరగిందన్నారు.

సిద్ధాంతాల సామ్యం లేని పార్టీల కలయిక వల్ల ప్రయోజన మేమిటి అన్న దానికి ప్రజా

తుగా 5 పేజీలో

ముస్లిం సంస్థల సమన్వయం

ఢిల్లీ మహాసభ నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 20 : కాంగ్రెస్ పార్టీలు సహా వివిధ రాజకీయ పార్టీల విధానాలపై ప్రాబల్యాన్ని కనపరచేందుకుగాను ప్రతి రాష్ట్రంలోని ముస్లింసంస్థల కార్యకలాపాలను సమన్వయపరచేయడానికి దేశం [illegible] ప్రతినిధులతో [illegible]

ప్రమాణ స్వీకారం కేంద్రాలు [illegible] ఎక్కువ సంఖ్యలో ఉండటం అవసరమన్నారు.

మంత్రులు తరచు పర్యటనలు చేస్తూ విజయవాడ, కర్నూలు, విశాఖపట్టణం, నెల్లూరు వంటి ముఖ్య కేంద్రాలలోనే విడిదిచేసి కాలం సరిపుచ్చేస్తున్నారని, తమ రాజకీయ పార్టీ పరంగా ప్రయోజనాలకే ఎక్కువ ప్రాముఖ్యత యిచ్చి పరిపాలనా బాధ్యతలను విస్మరిస్తున్నారని పెచ్చరించారు.

వీరు ఆయా జిల్లాలకు మంత్రులూ కేవలం శాసనాలకు మంత్రులూ అని కూడా ప్రజలు గుసగుసలాడుతోందని యిది ప్రజాస్వామ్యం నిజానికి కాదని అల్లకింద్రులైన పరిపాలనా పద్ధతి అన్నారు.

చేయాల్సిన కార్యక్రమాలు

విజ్ఞప్తి చేస్తూ కోర్టు వారి తీర్పు అనంతరం ఈ సభ్యుల ప్రభుత్వం అస్థిరమైనదని గమనించి 300 మంది [illegible] రయ్యారు. ముస్లిం మజ్లిస్, అఖిలభారత సంఘం (బెంగా), ఇత్తేహాదుల్ ముషల్మీన్ (ఆంధ్ర) ముస్లిం లీగ్ (ఉత్తరప్రదేశ్), ఆల్ ఇండియా మజ్లిస్ (తమిళనాడు), ఇండియన్ ముస్లిం లీగ్ (బెంగాల్) భారతదేశంలో ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్ నెలకొల్పిన ఇన్‌సాని బరదరిసంస్థల, ఇతర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

తిరువేలి(ఆంధ్ర),అఖిలభారత షెడ్యూల్డ్ జాతుల సమాఖ్య ప్రతినిధులు పరిశీలకులుగా సభలో పాల్గొన్నారు.

ముస్లింల సమస్యలపై దర్యాప్తుకు ప్రభుత్వం ఒక సంఘాన్ని వేయడం, ముస్లిములకు, ఇతర మైనారిటీలకు కేంద్రంలోను, రాష్ట్రాలలోను సలహా సంఘాలను ఏర్పాటు చేయడం పోలీసు బలగంలో ముస్లింలను హెచ్చుగా చేర్చుకోవడం మొదలైన విషయాలను గురించి యీ మహాసభ చర్చిస్తుంది.

లక్ష్యాన్ని సాధించే వరకు పోరాటం

వియత్నాంగ్‌ల నిర్ణయం : జాతీయ విమోచన మండలి అధ్యక్షుని ప్రకటన

హాంగ్‌కాంగ్, డిసెంబర్ 20: దక్షిణ వియత్నాంలో కమ్యూనిస్టులు తమ లక్ష్యాలను సాధించేవరకు యుద్ధాన్ని విరమింపబోరని జాతీయ విమోచన మండలి (వియత్నాంగ్) అధ్యక్షుడు గుయన్ హుతో ప్రకటించారు.

దక్షిణ వియత్నాంలోని ఒక విమోచన ప్రాంతంలో నిన్న జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ అనేక దశాబ్దాలుగా తమ దేశ ప్రజలు జాతీయ హక్కులు, స్వయం నిర్ణయాధికారాలకోసరం పోరాడుతున్నారని పేర్కొన్నారని నియత్నాంగ్ వార్తాసంస్థ తెలియజేసింది.

నిజమైన శాంతి కోసరం వియత్నాం ప్రజలు అన్ని కష్టాలను భరించి, త్యాగాలుచేసి, ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా వున్నారు. అని ఆయన స్పష్టం చేశారు.

వియత్నాం ప్రజలను బెదిరింపులు భయపెట్టజాలవు. ఏ మాయోపాయాలు మోసం చేయజాలవు అని శ్రీ హో అన్నారు.

సైగాన్ పట్టణంలో వివిధ ప్రాంతాలపై పెద్ద పెద్ద రాకెట్లు ప్రయోగించటం ద్వారా వియత్నాంలో ప్రజా తిరుగుబాటు 24వ వార్షికోత్సవాలను వియత్నాంగ్‌లు నిన్న జరిపారు.

నిన్న పొద్దయం సోవియెట్ యూనియన్‌లో తయారు అయిన ఈ రాకెట్లవలన ఆరుగురు పౌరులు మరణించారు. ఒక పోలీసుతో సహా ఏడుగురు గాయపడ్డారని సైగాన్‌లో ప్రభుత్వ ప్రతినిధి తెలిపారు. చనిపోయిన వారిలో నలుగురు, గాయపడిన వారిలో ఆరుగురు పిల్లలని తెలుస్తున్నది.

నేడు జాతీయ విమోచన దళం 10వ వార్షికోత్సవం జరుగుతుంది కాబట్టి వియత్నాంలో గెరిల్లా చర్యలు జరుగగలవని ముందుగానే ఊహించారు.

రేపు ఉత్తర వియత్నాంలో ప్రజాసేవ 26వ వార్షికోత్సవం జరుగుతుంది.

వియత్నాంగ్‌లకు మావో సందేశం

ఇండోచైనాలోని అమెరికన్‌లను తరిమివేయటానికి వియత్నాం ప్రజలకు చైనా తన [illegible] మేరకు [illegible] మావో [illegible] 600 [illegible] లకు పంపి యిచ్చారు.

దక్షిణ వియత్నాం జాతీయ విమోచన మండలి 10 వ వార్షికోత్సవం సందర్భంగా ఆ మండలి అధ్యక్షులు శ్రీ తోకు చైనా నాయకులు మావో, లిన్‌పియావో, చౌ ఎన్ లైలు ఒక సందేశం పంపారు.

———:o:———

కంబోడియాకు అమెరికా దళాలు

రోజర్స్ విముఖత

వాషింగ్టన్, డిసెంబరు 20: కంబోడియాకు అమెరికా సైనిక దళాలను, లేదా సలహాదారులను పంపడాన్ని నిరాఉధిస్తూ సెనేట్‌లో తెచ్చిన తీర్మానాన్ని అమెరికా విదేశాంగ మంత్రి విలియమ్ రోజర్స్ సమర్థించారు.

కంబోడియాకు సైనికంగా ఎలా తోడ్పడాలన్న సమస్య అమెరికన్ కాంగ్రెసులో ఇప్పుడు వివాదంగా మారింది. ఇలాంటి పరిస్థితిలో విదేశాంగ మంత్రి రోజర్స్ సెనెట్ ముందున్న శాసనాన్ని బహిరంగ ప్రకటన ద్వారా సమర్థించారు. తాము ఈ విషయాన్ని సెనెటర్ ఫ్రాంక్ చర్చి (డెమొక్రాట్)కి లేఖ ద్వారా తెలియజేసినట్లు రోజర్స్ పేర్కొన్నారు.

కంబోడియాలోని జనరల్ లాన్‌నాల్ ప్రభుత్వాన్ని నిలబెట్టే పూచీ అమెరికాకు ఎంత మాత్రం లేదని రోజర్స్ స్పష్టం చేశారు.

———:o:———

రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

హైదరాబాద్,డిసెంబరు20:హైదరాబాద్‌లోని ప్రధాన సచివాలయంకిప్పుడిలో నేలలో 21 వ తేదీ సాయంత్రం మూడుగంటలకు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం సమావేశం జరుగుతుంది.

అనంతపురం జిల్లాలో పట్టు పరిశ్రమ అభివృద్ధి

1970-71లో రాయలసీమ అభివృద్ధి నిధులనుంచి రు 1.63లక్షలుకేటాయింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 20: 1970—71లో అనంతపురం జిల్లాలో పట్టు పరిశ్రమాభివృద్ధికి రాయలసీమ అభివృద్ధి నిధుల నుంచి 1.63 లక్షల రూపాయలు కేటాయించినట్లు అధికార వర్గాలద్వారా తెలియవచ్చింది.

పట్టు పరిశ్రమాభివృద్ధికి రాయలసీమ అభివృద్ధి కార్యక్రమంకింద సాలుగేండ్ల కాలంలో అమలు జరిపే 6.8 లక్షల రూపాయల పథకాన్ని సూచించడం జరిగింది. అనంతపురం జిల్లాలో 1970—71లో 1.63 లక్షల రూపాయల ఖర్చుతో పథకం అమలు జరుపుతారు.

మదకసిర, కదిరి, హిందూపూర్ తాలూకాలలోని రైతు కుటుంబాల నుంచి 140 మంది అభ్యర్థులను తీసుకుని శిక్షణ యివ్వాలని తలపెట్టారు. శిక్షణ మూడు నెలలు పుంటుంది. ఒక్కొక్క జట్టులో 20 మంది చొప్పున తీసుకుని, వారికి ఒక్కొక్కరికి నెలకు 50 రూపాయలు స్టయిపెండు ఇస్తారు.

పాంకేతిక సిబ్బంది పర్యవేక్షణలో పట్టు పరిశ్రమ విస్తరణ పనికి రోజు 20 మంది కార్మికులను నియమించాలని, ఆర్థికంగా వెనుకబడిన పట్టుపరిశ్రమ దారులు 200 మంది కుటుంబాలకు కుటుంబానికి 250 రూపాయల మేరకు పరికరాలు సప్లయి చేయాలని తలపెట్టారు.

నాలుగేళ్ళ కాలంలోను అదనంగా 2 వేల ఎకరాలలో పట్టు ఉత్పత్తిని పెంచాలని తలపెట్టారు.

కాఫీతోటల అభివృద్ధి

ప్రత్యేక సంస్థ ఏర్పాటుచేసే [illegible]

హైదరాబాద్, డిశంబరు 20 : ఆంధ్రప్రదేశ్‌లో కాఫీ తోటల విస్తరణకు తోటల అభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసే ప్రతిపాదనను రాష్ట్రప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది.

అటవీశాఖచే తోటల పెంపకానికి 1968—69లో ప్రభుత్వం 6 వేల రూపాయలు మంజూరు చేసింది.

1970—71వరకు మొత్తం 1195 స్వర [illegible] ప్రభుత్వ రంగంలో కాఫీ తోటల [illegible] గుర్తించింది.

వైద్యము

పురుషుల నరముల బలహీనతకు నమ్మకమైన చికిత్స. 25 రోజులకు ఎక్లాసు రు. 75 బి క్లాసు రు.50 సి క్లాసు రు. 25.ఆర్డర్‌తో రు. 10/- అడ్వాన్సు పంపవలెను, డా॥ డి. ము నెయ్యి, స్పెషలిస్టు! బాస్కర్ రంగయ్యనీధి—నరాల్‌పేట—నెల్లూరు2(ఎపి)

సేల్స్‌మన్‌లు కావలెను

ఆంధ్రప్రదేశ్‌లోని ఈ క్రింది సెంటర్లలో పోలో కోవా విక్రయించుటకు సేల్స్‌మన్‌లు కావలెను. హైదరాబాదు, సికింద్రాబాదు,బాలానగర్,నిజామాబాదు,కొత్తగూడెం,శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం, రామచంద్రపురం, కాకినాడ, ఏలూరు, భీమవరం, విజయవాడ, మచిలీపట్నం, గుంటూరు, తెనాలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, తిరుపతి, చిత్తూరు, కడప, ప్రొద్దుటూరు, గుంతకల్, అనంతపురం, కర్నూలు, ఆదోని. ప్రతి టౌనులోను సేల్స్ డిపో ఏర్పాటు చేయబడును. సేల్స్‌మన్‌లకు నెల 1 కి జీతం, రు. 150/— డిపో భర్చులు కంపెనీ భరిస్తుంది. కనీస విద్యార్హత S. S. L. C. 26.12.70లోగా పూర్తి చిరునామా e20 స్వకరులోదరఖాస్తులుపంపగోరుతాం.Box No.4877C/o,ఆంధ్రపత్రిక,మద్రాసు1

నటీనటులు కావలెను

ప్రొఫెషనల్ ఇంగేజ్‌మెంట్ పనులు ఇంకా ఆసంపూర్తిగానే ఉన్నాయని పేర్కొన్నారు. ఆసంపూర్తిగా ఉన్న పథకాల పూర్తి కానించడానికి ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు కనీసం తొండు కోట్ల రూపాయలు అయినా కేటాయించాలని వారు కోరారు.

క్షామానికి గురయిన ప్రాంతంలో త్రుటి, ఋణాల వసూళ్ళు నిలుపుదల చేయవలసిన దిగా విజ్ఞప్తి చేశారు. కనిగిరి, నర్సేవల్లి రిజర్వాయర్లకు, కోయిలకుంట్ల ప్రాంతాలకు స్థిరమైన రక్షణ కోసం కె.సి. కాలువ జలాలను విడుదల చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలవారు తిండి కోసం వలస పోయే సమస్యను తీర్చవలసిందిగా కోరారు. ప్రజలు కోరే విషయాలను పరిశీలించడానికి ఉన్నతాధికార సంఘాన్ని నియమించవలసినదిగా ముఖ్యమంత్రిని కోరుతున్నారు. రాజకీయమైన అల్లర్లే పాపుయం సంభవిస్తే అవి నిజరయ క్లీనింగ్‌లో గాని లేక యిస్త్రీలో గాని మంచనుభము గల వ్యక్తి కావలెను. శ్రీనివాస ఎలెక్ట్రిక్ డ్రై క్లీనర్స్, ఛాదిపత్రి.

విద్యా విషయము

ఇంటర్నేషనల్ ఏజెన్సీనందు ఉద్యోగములకు ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ సర్వీస్ సెంటర్‌వారు మీకు ఒక పదవకాశాన్ని కల్పిస్తున్నారు. మా "గోల్డన్ గైడ్" నందు పూర్తి వివరములు గలవు. అవి యు [1] ఫస్టరేర్‌లో కోర్సుల పట్టిక, [2] కనీస క్వాలిఫికేషన్ [3] స్కాలర్‌షిప్పులు, అసిస్టెన్షిప్స్, స్టడిగ్రాంట్సు, బుణములు, యూరప్, యు.ఎస్.ఎ., లేక కెనడాలందు అధ్యాపక వృత్తులు మీరు తెలా, యెక్కడ పొందగలరను వివరములు గల "బ్రోచర్" ప్రత్యేక కూర్పు కూడా లభించును. ఉచిత వివరములు ఓవర్‌సీస్ ఎడ్యుకేషనల్ సర్వీస్ సెంటర్, G-74, టిజన్ సింగ్ పార్కు, న్యూఢిల్లీ-3 నుండి పొందవచ్చును.

పోయింది

3—12—70 న తేది లక్ష్మీవారము మధ్యాహ్నము కాకినాడనుండి ఏలేశ్వరము పోయే బస్సులోగాని వేసిన పచ్చరంగు బట్టల ట్రంకు పెట్టె సామర్లకోట బస్సుస్టాండులోపోయినది. పెట్టె విషయము తెలిసిన వారు ఈ క్రింది అడ్రసుకు తెలియపర్చిన, అందచేసిన తగు బహుమతి భవ్యబడును.

ఇట్లు,
వాసా కోటేశ్వరరావు,
బొప్పే వారి వీధి, పెద్దాపురము,
తూర్పుగోదావరి జిల్లా
తేది 18—12—1970

WANTED

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు డ్రాయింగు& అగ్రికల్చర్ సబ్జక్టులలో 4 నెలలు ట్రయినింగు పొందుటకు 8 వ క్లాసు ప్యాసు, S.S.L.C, S.S.C, మెట్రిక్, 7th ఫారం, P.U.C., H.S.C.ప్యాసు(లేక)తప్పినఅభ్యర్థినీ అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుతున్నవి.

ఈ కోర్సులు ప్యాసయిన వారు డ్రాయింగు టీచర్సుగను, ఫీల్డ్ అసిస్టెంట్సుగను,అగ్రికల్చర్ యిన్‌స్ట్రక్టర్లుగను ఫారం అసిస్టెంట్సుగను, మేస్త్రీలుగను, పనిచేసి నెల 1 కి రు 190 పై గవర్నమెంటు ఉద్యోగములు పొందెదరు. మెరిట్ స్కాలర్‌షిప్స్, హాస్టలువసతి మరియు ఉద్యోగము గ్యారంటీమీద అవకాశములుగలవు.

తిలక్‌రోడ్— అనంతపురం, మెయిన్ రోడ్— అమలాపురం, కాకినాడ, భీమవరం, గుడివాడ, ఒంగోలు, మచిలీపట్నము, నరసారావుపేట, విశాఖపట్టణము, కడప, విజయవాడ, మొదలగు చోట్లలో, మీ గు సెంటర్లలో చేరువారు నమ్మకమైన పబ్లిక్షేషన్స్ & ప్రాస్పెక్టస్ దిగువ పెద్దాపీ గ్రామానికు రు. 1 M.O. చేసి పొందవచ్చును.

S. S V. Ag. T. INSTITUTE
Ramarao Peta, KaKinada-4

వాయిదాలచెల్లింపుపద్ధతిపై ట్రాన్సిస్టర్

[పూచీతో సహా]
బిన్నీ మాస్టర్
3 బ్యాండ్ ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ రూ. 165. నెలకు రు. 10 వంతున చెల్లించి పొందవచ్చును. ప్రతిగ్రామము లేకపట్టణమునకు పంపవచ్చును. ఇంగ్లీషులో నేడే వ్రాయండి.

JANTA SALES CO. (A P.)
3/43, Shakthinagar, Delhi-7.

ప్రకటన

"రు. 200/—చెల్లించి జావా లేక రాజ్‌దూత్ స్కూటర్ గెలుచుకోండి" [25 నెలలు]. మొదటి డ్రా తేది 14-1-71. [గెలుపొందినవారు తర్వాత యిన్‌స్టాల్ మెంట్లు చెల్లించ నక్కరలేదు. మీ మొదటి ఇన్‌స్టాల్ మెంటు రూ. 201/—ను ఎం. ఒ. లేక డ్రాప్పు ద్వారా పంపండి.
Bhavani Agencies, 2550, Rajagopala Swamy Koil Street, Thanjavur-1 Tamil Nadu)

వాయిదా చెల్లింపులపై ట్రాన్సిస్టర్

3 బ్యాండ్, ఆల్‌వరల్డ్ మ్యూజిక్ సూపర్ డబుల్ స్పీకర్ 8 ట్రాన్సిస్టర్లు నైట్‌లాంపుతో నెల రు10 వంతున చెల్లించి పొందండి. ధర రు.240/- విజిటింగ్ కార్డుకు పంపబడును.

METRO SALES (J—18)
Vijay Nagar, Delhi-9.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

(ప్రజాపనుల శాఖ (రహదార్లు మరియు భవనములు)

చిట్ టెండరు నోటీసు 10/70-71 తేది 19-12-70

టెలిగ్రాం : సూపర్వైజ్ టెలిఫోన్ : 21044

సీలువేసిన టెండరు లంప్‌సమ్ కంట్రాక్టు పద్ధతిపై గుంటూరు రహదార్లు భవనముల శాఖ పేనలు హైవేస్ సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరువారిచే ఈ క్రింద నుదహరించిన పనులకు ఎదురుగ సూచించిన ప్రకారము రిజిస్టరు అయిన కంట్రాక్టరుల నుండి తేది 20—1—1971మధ్యాహ్నము 3 గంటల వరకు (I.S.T.) గుంటూరులో వారి ఆఫీసువద్ద తీసికొనబడును. టెండర్లు అదేరోజున మధ్యాహ్నము 3—30 గంటలకు తెరవబడును.

టెండరుషెడ్యూలులకోరువారు తాము విలువనులకు సరియుగుణ్ణానులోకంట్రాక్టరుగ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రజాపనుల శాఖలో రిజిస్టరు అయినట్లు దాఖలా చూపవలెను. కంపెనీ కంట్రాక్టరులు వారియొక్క ఘనతను మరియు రు దిగువ పనులలో అనుభవమును ధృవపరుచుచు సూపరింటెండింగు ఇంజనీరుగార్కి సంతృప్తికరమైన దాఖలా చూపవలెను.

చిట్ టెండరు నోటీసు నెం. 10/70—71 తేది 19—12—70 పనుల పేర్లు

వ నెం.	పనిపేరు	పనికి సంబంధించిన నేపనలు హైవే డివిజను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు	టెండరు షెడ్యూలు ఖరీదులమొత్తం కప్పున్నతో. సహా	ధరావత్తు సొమ్ము	పనిపూర్తి చేయు కాలము	టెండరు పెట్టుటకు అర్హతగల క్లాసు కంట్రాక్టరు
1.	జాతీయ రహదారి నెం. 5 మద్రాసు కలకత్తా రోడ్డు 233/7మైలురాయి వద్ద బ్రిడ్జిని పునర్‌నిర్మించుటకు.	గుంటూరు	51—50	1550	4 నెలలు	I, II, II
2.	జాతీయ రహదారి నెం. 5 మద్రాసు కలకత్తా రోడ్డు 244/7మైలు వద్ద బ్రిడ్జిని పునర్ నిర్మించుటకు.	గుంటూరు	51—50	3850	6 నెలలు	I, II, III

టెండరు షెడ్యూలుల కొరకు సూపరింటెండింగు ఇంజనీరు (రహదార్లు భవనములు) నేపనల్ హైవేస్ సర్కిలు, గుంటూరు—4 వారికి 6—1—71 తేదీ సాయంత్రము 5గంటలోగా చేరునట్లు ధరఖాస్తులతో పంపవలయును. ధరఖాస్తులతో టెండరు షెడ్యూలుల ఖరీదు నాల్గవ కాలములో సూచించిన విధముగ ఆయా పనులకు సంబంధించిన మూడవ కాలములో సూచించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (రహదార్లు భవనములు) నేపనలుహైవేసు డివిజను వారి ఖాతాకి III Other Remittences పద్దునకు జమచేసిన చలాన మాత్రము జతచేయవలెను. టెండరు షెడ్యూలు ఖరీదు ఏ పరిస్థితులయందును వాపసు ఇవ్వబడదు.

టెండరు షెడ్యూలులు తేది 11—1—71 నుండి 16—1—71 వరకు పైనుదహరించిన సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయములో ఆఫీసు పనిచేయు కాలములో పొందవలెను. పోస్టుద్వారా షెడ్యూలులు పంపబడవు.

(సం.) టి శ్రీనివాస మొదలి.
సూపరింటెండింగు ఇంజనీరు.
పి. డబ్లు. డి. (రహదార్లు, భవనములు)
నేషనల్ హైవేసు సర్కిలు, గుంటూరు—4

పదిహేడు నదులపై చైనా - రష్యా ఒప్పందం

పారిస్, డిసెంబరు 20 : పదిహేడు నదులలో సదనల రాక పోకలపై సోవియెట్ యూనియన్ కమ్యూనిస్టు చైనాల మధ్య ఒక ఒప్పందంపై సంతకాలు జరిగినట్టు సోవియట్ వార్తా సంస్థ టాస్ గత్యాలి తెలియచేసింది.

అమూర్, ఒస్సూరి, ఆర్గున్, సాంగాచ్ నదులు, ఇంకా సరస్సులో సదనల రాక పోకలపై చైనీస్ పట్టణమైన హైహెలో చైనా—రష్యా అధికారుల మధ్య చర్చలు జరిగిన అవసరం మొన్న ఈ ఒప్పందంపై సంతకాలుజరిగినట్టు టాస్ తెలియ జేసింది. ఇది చైనా — రష్యా అధికారుల మధ్య జరిగిన 16వ సమావేశం. 17వ సమావేశం రష్యాలో 1971లో జరుగుతుంది.

లాటరి టిక్కెట్లు

అన్ని రాష్ట్రముల లాటరీ టిక్కెట్లు దొరుకును.
టిక్కెట్లు ఒకటికి రు. 1/—. ఆర్డినరీ పోస్టులో 0—30, రిజిస్టరు పోస్టులో 1—25 పైసలు అదనం.
దొరుకు చోటు:
ప్రముఖ K. V. L. నాగేశ్వర్, సూటుమార్కెట్ నెం. 22, మద్రాసు—1.

లాటరి టిక్కెట్లు

నూరుకు నూటయర్ అభాకాల్కులలో రాజస్థాన్ బంపర్ ప్రయిజు రు. 10 లక్షలు యు.పి. బంపర్ ప్రయిజు రు. 7½ లక్షలు హర్యానా బంపర్ ప్రయిజు రు. 10 లక్షలు ఇండియన్ RC బంపర్ ప్రైజు రు. 5 లక్షలు ఇంకా అన్ని రాష్ట్రముల లక్కీ లాటరీ టిక్కెట్లు మా వద్ద లభించును. 1 టిక్కెట్టు రు. 1. పోస్టేజి అదనం. అన్ని రాష్ట్రములుచేరి 15 టిక్కెట్లు రు.15 పోస్టేజీ ఉచితం. M.O.పంపించండి.
JAIN LOTTERY AGENCY
Main Road, Bhimavaram (W G)

ప్రకటన

శ్రీ నారసింహ హెూమియో డిస్పెన్సరీ
ఉప్లిపాలెం : : గుంటూరు జిల్లా.
హెూమియోపాతివైద్యముతెలుగు&ఇంగ్లీషుభాషలలో పోస్టులూక్షణద్వారాలోతోధింపబడును.ఆంధ్ర హెూమియోబోర్డువారిక్షణలకుతర్ఫీదుఇవ్వబడును (ప్రాస్పెక్టస్‌ఉచితంఅనారోగ్యంతోబాధపడుచున్న వారెల్లరు మా చికిత్సద్వారా ఆరోగ్యమును పొందగలరు. రోగులపరీక్ష (ప్రతిరోజు&శుభవారములు మాత్రము ఉ. 8 నుండి 12గం॥వరకు సా. 3 నుండి6గం. వరకు. దూరప్రాంతీయులుపోస్టుద్వారా చికిత్స చేయబడును. వ్యాధులక్షణములు తెల్పుచూ 20పై పోస్టు కవరుతో వ్రాయండి.
Dr.N.L.Narasimhacharyulu, H.M.D.S.
consulting physician.

రు.2750000 గెలవండి!

రాజస్థాన్ 1వ ప్రైజు ... 1000000
హర్యానా 1వ ప్రైజు ... 1000000
ఉత్తరప్రదేశ్ ... 750000
అన్ని రాష్ట్రముల లాటరీ టిక్కెట్లు మా వద్ద అభించును.
ఒక టిక్కెట్ రు. 1/-పోస్టేజి అదనం.
అన్ని రాష్ట్రములు 25 టిక్కెట్లు పెట్టు ఖరీదు రు. 35. పోస్టేజి ఉచితం.
ఎం.ఒ./పోస్టల్ ఆర్డరు పంపండి.
PRAMILA AGENCY
All States Authorised Lottery Dealers,
4, Kuppu Muttu Mudali St., Triplicane, Madras-5.

1971 లో మీ అదృష్టము

మీరు ఒక పోస్టు కార్డు మీద యేవుప్పుము పేరునైనా వ్రాసి మీ అడ్రసు తెలుపండి మేము మీకారాబోవు పన్నెండునెలలో జరుగు ముఖ్య సంఘటనలు అనగా వ్యాపారంలో లాభ నష్టాలు సర్వీసులో ప్రమోషన్& ట్రాన్స్‌ఫరు, పిల్లల జననం, వివాహం, సుఖసంతోషాలు మరియు చెడు నక్షత్రాలకు శాంతి చేసుకొను విధానములు రు. 1—25లకే పంపెదము పోస్టేజిఅదనం.ఒకదఫాచూచినతృప్తి చెందగలరు.
PT. DEVDUTT SHASTRI
RAJ JYOTISHI (APM)
PB 86, JULLUNDUR CITY

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సాతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!
DOL:327 TEL

ఆసియా క్లియరింగ్ యూనియన్

కాబూల్ సభలో విస్తృతంగా మదతు: సన్నాహక సంఘం ఏర్పాటుకు నిరయం

కాబూల్, డిసెంబరు 20: ఆసియన్ క్లియరింగ్ యూనియన్ స్థాపించాలన్న భారత్, మరి ఆరు దేశాల ప్రతిపాదనకు నిన్న ఇక్కడ ఆసియన్ ఆర్థిక మంత్రుల సభలో మద్దతు లభించింది. రానున్న కొద్ది మాసాలలో ఈ క్లియరింగ్ యూనియన్ స్థాపనకు ఏర్పాటు అయే సన్నాహక సంఘంలో కనీసం 13 దేశాలు చేరగలవని భావించబడుతున్నది.

ఆసియన్ క్లియరింగ్ యూనియన్, వాణిజ్య విస్తరణకు, ఆసియన్ రిజర్వు బ్యాంకు స్థాపనకు బ్యాంకాక్ సమావేశంలో యబడిన మూడు ప్రతిపాదనలను గట్టిగా వ్యతిరేకించిన మలేసియా ఇప్పుడు ఈ సన్నాహక సంఘంలో చేరగలదని భావించబడుతున్నది. నెలరోజులలో ఈ సన్నాహక సంఘం సమావేశం జరగనున్నది.

థైలాండ్ కూడా ఈ సంఘంలో చేరగలదని భావించబడుతున్నది. ఈ దేశాలన్నీ కూడా ఆసియా ప్రాంతీయ వాణిజ్య విస్తరణకు కూడా కృషి చేస్తాయి.

అయితే ఆసియా రిజర్వు బ్యాంకు ఏర్పాటుకు మాత్రం మరోక సంవత్సరం వ్యవధి పట్టవచ్చునని ఆసియా, దూరప్రాచ్య ఆర్థిక వ్యవహారాలసంఘంనిర్వాహకకార్యదర్శి ఉమయన్ చెప్పారు.

ఈ ఆసియన్ క్లియరింగ్ యూనియన్‌లో చేరవలసిందిగా కోరబడిన దేశాలు నెలరోజుల లోపల ఈ ప్రతిపాదన పట్ల ఆసక్తి కనబరచినట్లే, ఈ యూనియన్‌లో అవి చేరడానికి అనుమతించడం జరగదు.

దిన్న ఇక్కడ ఆసియా ఆర్థిక మంత్రుల సమావేశం ముగియడానికి ముందు సభ్యదేశాలు ఆసియన్ క్లియరింగ్ యూనియన్ నెలకొల్పడానికి చర్చలు జరిపేందుకు సన్నాహక సంఘాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

ఆసియా వాణిజ్య విస్తరణ కార్యక్రమంపై బాంకాక్ ప్రతిపాదనలో ఆగు మార్పులు చేసేందుకు సభ్య దేశాలలో ఒక సంఘాన్ని ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించారు.

ఈ నిర్ణయం ఫలితంగా ముందుగా భారత్, ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్, నేపాల్, బియత్నాం, కొరియా, (శ్రీలంక దేశాలలో వెంటనే ఈ ఆసియన్ క్లియరింగ్ యూనియన్ ఏర్పాటు అవుతుంది. తర్వాత ఆసక్తికల దేశాలు దీనిలో చేరతాయి.

కాబూల్ ప్రకటనను రూపొందించిన మునియా తయారీ సంఘంలో క్లియరింగ్ యూనియన్ ఏర్పాటు ప్రతిపాదనను ప్రధానంగా ఆస్ట్రేలియా, జపాన్‌లు వ్యతిరేకించినవి. కాని తమ నవరణలపై ఒత్తిడి చేయకుండా ఆస్ట్రేలియా, జపాన్‌లను భారత్ ఒప్పించగలిగినందున, నివరకు ఈ ముసాయిదా తయారీ సంఘం సిఫార్సులు ఏకగ్రీవంగా వచ్చినవి.

ఆసియా ప్రాంతీయ వాణిజ్యంలో స్థానిక కరెన్సీలను వినియోగించి, విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయడం ఈ క్లియరింగ్ యూనియన్ స్థాపించడంలోగల ఉద్దేశ్యాలలో ఒకటి.

:o:

లోక్‌సభ రదుపై రాష్ట్రపతి అధికారం

ఢిల్లీ సదస్సులో భిన్నాభిప్రాయాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 20 : లోకసభను రద్దుచేసి ఎన్నికలు జరిపించాలని (ప్రధాని సిఫార్సు చేస్తే దానిని తిరస్కరించే విశక్షణాధికారం రాష్ట్రపతికి వున్నదా ?

పార్లమెంటుకు ఎన్నికలు త్వరలో జరుగనున్నాయన్న వదంతులు వ్యాపిస్తున్న ఈ తరుణంలో నిన్న రాజధానిలో జరిగిన ఒక సదస్సులో పై (ప్రశ్నను గురించి తర్జనభర్జన జరిగింది.

సదస్సులో పాల్గొన్న రాజ్యాంగ నిపుణులు, (ప్రజా నాయకులూ, (పత్రికా రచయితలు విభిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసినందున ఈ అంశంపై సదస్సు ఒక అభిప్రాయానికిరాలేక పోయింది.

ఈ విషయంలో (ప్రధాని యిచ్చిన సలహా రాష్ట్రపతి ఆమోదించి తీరాలని కొందరు అభిప్రాయపడగా, రాజ్యాంగం (ప్రకారం రాష్ట్రపతికి విశక్షణాధికారంగలదనీ, (ప్రధాని సలహాను తిరస్కరించి, (ప్రత్యామ్నాయ (ప్రభుత్వం ఏర్పాటు గురించి (ప్రయత్నాలు జరుపవచ్చునని పలు కొందరు వాదించారు.

లోకసభను రద్దుచేసే పక్షంలో సభవారి అభిప్రాయాలను రాష్ట్రపతిమన్నించేలాగా, లోక్‌సభను రద్దు చేయాలనే విజ్ఞప్తి కేవల (ప్రధాని చేస్తే సరిపోతుందా లేక మంత్రి వర్గం మొత్తం ఇటువంటి విజ్ఞప్తి చేయాలా అన్న అంశాలపై గూడా విభిన్నాభిప్రాయాలు నెలకొనడినాయి.

:o:

హైకోర్టు జడ్జిగా శ్రీ రాములు నియామకం

న్యూఢిల్లీ, డిసెంబరు 20 : ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తి శ్రీ పి. శ్రీరాములును ఆ కోర్టులో న్యాయమూర్తిగా నియమించినట్లు నేడిక్కడ అధికార ప్రకటన వెలువడింది.

మరుగుజ్జుకుక్క

బ్రిస్బేన్, డిసెంబరు 20 :— పొట్టి చొక్కాలు, చిట్టిదుస్తులు, చిన్న రేడియోలు తయారు అవుతున్న ఈ ఆధునిక యుగంలో మరుగుజ్జుకుక్క కూడా ప్రత్యక్షం అవబడింది.

బ్రిస్బేన్ నగరంలో ఒక కుక్కల పెంపకందారుడు దాదాపు ఆట బొమ్మ ప్రమాణంలో ఉండే మరుగుజ్జు కుక్కను పెంచాడు. ఈ కుక్కపొట్టిగా పెరిగిన తర్వాత కిలో కంటే కొంచెం ఎక్కువ బరువు ఉంటుంది. ఎత్తు నిడుపున్నర సెంటి మీటర్లు, పొడవు 25 సెంటి మీటర్లు ఉంటుంది.

కుక్కలను పెంచుకునే వారు చేసేంటిలో గాని, సరకులు తేవడానికి బజారుకు తీసుకు వెళ్లే చిన్న బుట్టలోగాని దీన్ని పెట్టుకుని వెళ్లవచ్చు.

ఈ మరుగుజ్జు కుక్కనాన్ని పెంచిన ఆస్ట్రేలియా వాసి ఇంకా ఈ జాతికి నామకరణం చేయలేదు.

గాయపడిన వారిని ముఖ్యమంత్రి పరామర్శ

భారీ విద్యుత్ కర్మాగారం పనివారి సమ్మె పరిస్థితి

(ఆంధ్రపత్రిక (ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 20 : ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేటి ఉదయం జహీరాబాద్ వెళ్లే మార్గంలో రామచంద్రపురం దగ్గర సమ్మెలో ఉన్న కార్మికులు, భారీ విద్యుత్ కర్మాగార కార్మికులను కలుసుకొని నిన్న పోలీసులు లాఠీలతో కొట్టినవారిని, తగిలిన దెబ్బలను చూశారు. కార్మికులకు తృప్తికరంగా పరిష్కారం జరిగేటట్లుగా చూడమని కోరారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ జి. వెంకటస్వామి ఒక (ప్రకటనలో (రాష్ట్ర కార్మిక మంత్రి వైఖరి ఈ వ్యవహారంలో పక్షికంగా ఉన్నది గనుక కేంద్ర కార్మిక మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య హైదరాబాద్ వచ్చి ఈ తగాదాలో జోక్యం చేసుకోవాలని కోరారు. 80 శాతం పనివారు హాజరు అవుతే కొద్దిమంది బయటివారి అనరాలో ఆగడం చేసి అల్లరి చేస్తున్నారని శ్రీ వెంకటస్వామి ఆరోపించారు.

భారీ విద్యుత్ కర్మాగారం జనరల్ మేనేజరు శ్రీ సి.బి. కరియప్ప మొన్న ముఖ్యమంత్రిని, ఆ మొన్న కార్మిక సంక్షేమ మంత్రిని కలుసుకొని సమ్మె పరిస్థితిని గూర్చి మాట్లాడారు.

నిన్న లాకవుట్ ఎత్తివేశామని పాలక వర్గం (ప్రకటించినా మామూలు పరిస్థితులు రామచంద్రపురంలో ఏర్పడలేదు.

రాష్ట్రంలో పోలీసు అత్యాచారాలు

శాసనమండలిలో పలువురి విమర్శ

(ఆంధ్రపత్రిక (ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 20 : రాష్ట్ర శాసన మండలిలో శాంతి భద్రతల పరిస్థితిపై చర్చను (ప్రారంభిస్తూ, తమ దృష్టిలో పోలీసుల అత్యాచారాలుగా ఉన్న సంఘటనలను ఆంతరంగిక వ్యవహారాల మంత్రి దృష్టికి శ్రీ కె. ఎల్. నరేంద్ర తెచ్చారు. రెండు నెలల క్రితం యువజన సమాఖ్యకు చెందిన కొంత మంది సభ్యులను నిజామాబాద్‌లో పోలీసులు అరెస్టు చేశారు. వారు మంచినీరు కోసం పోలీసులను అడుగగా ఒక సబ్ ఇన్‌స్పెక్టర్‌వారికి మూత్రం యిస్తామన్నారు. అని ఆయన చెప్పారు.

అనంతపురంలో పురపాలక సంఘం అధ్యక్షుడు కొన్ని గుండిసెలను పోలీసుల సహకారంతోను, సంఘవిద్రోహశక్తుల తోడ్పాటుతోను, తొలగించారని, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించారని అన్నారు.

రాష్ట్రంలో నక్సలైటులను అణచివేయడానికి పటిష్ఠమైన చర్య తీసుకున్నందుకు (ప్రభుత్వాన్ని శ్రీ జి. నాగభూషణం (వ్యకాం) అభినందించారు.

రాష్ట్రంలో నక్సలైటు ఉద్యమం అణచివేయడంలో (ప్రభుత్వం విఫలమైందని శ్రీ సుధాకరరావు (తె. జ. సం) చెప్పారు. (ప్రజల సాంఘిక ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని (ప్రభుత్వం చర్యలు తీసుకోక పోతే ఉద్యమం అణగదు. ఆంధ్రప్రదేశ్‌లోనే గాక మొత్తం దేశంలో పోలీసు పరిపాలన వ్యవహారంలో పూర్తి దర్యాప్తు జరుగాలన్నారు. అసలు పోలీసులేదు. అంతా అల్లరులేనన్నారు.

పోలీసులు అధికార రాజకీయ పక్షానికి విభాగంగా తయారయినారని (ప్రజలపై విజృంభించారని అన్నారు.

పోలీసు పరిపాలనా వ్యవహారాల విషయంలో దర్యాప్తుకు ఒక సంఘాన్ని వేయవలసిందిగా ఆయన కోరారు. అందువల్ల (ప్రజలలో విశ్వాసం నెలకొనగలదన్నారు.

కడప, కర్నూలు జిల్లాలలో శాంతి భద్రతల పరిస్థితి చాల అధ్వాన్నంగా ఉందని శ్రీ వి. రామారావు (జనసంఘం) అన్నారు. ఇది పోలీసులు సరిగా వ్యవహరించనందువల్ల అతిగా వ్యవహరించినందువల్ల పరిస్థితి అని అన్నారు.

కొంత కాలం క్రితం ఇబ్రహింపట్నంలో ఒక వ్యక్తి హత్యకానింపబడినాడు. హత్యను పోలీసు ఖునకాలు గుర్తించినాయి. అయితే హత్య కానించిన వ్యక్తిపై చర్యతీసుకోవడంలో పోలీసులు విఫలురయినారన్నారు.

నిజామాబాద్, వరంగల్లు, కరీంనగర్‌లలో జనసంఘం కార్యకర్తలను పోలీసులు అనవసరంగా బెదిరిస్తున్నారని చెప్పారు. పోలీసు వ్యవస్థను పునర్వ్యవస్థీకరించాలన్నారు.

రాష్ట్రంలో నక్సలైటు ఉద్యమాన్ని జయప్రదంగా అణచినందుకు ఆంతరంగిక వ్యవహారాల మంత్రిని శ్రీ డి. కొండయ్య చౌదరి (స్వ) అభినందించారు. రాయలసీమ కొట్టాటలు ఎక్కువ కావడాన్ని ఆయన ప్రస్తావించారు. శాంతి భద్రతల పరిరక్షణక్కు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు అత్యాచారాల విషయమై దర్యాప్తు జరుపాలన్నారు.

శ్రీ వై. వి. కృష్ణారావు (మి.క) ప్రస్తుతం (ప్రతిచోట అల్లర్లు మినహా శాసనం లేదన్నారు. శాంతి భద్రతల పేరిట పోలీసులు అమాయక (ప్రజలు దబాయిస్తున్నారన్నారు. నేట్ల వ్యతిరేకంగా (ప్రజలను విర్భంధించడం పోలీసుల అత్యాచారాల విషయంలో న్యాయ దర్యాప్తుకు ఉత్తర్వు చేయాలన్నారు.

ఎం.పిలు కానివారిపై ఆరోపణలు

లోక్‌సభలో ఇచ్చిన రూలింగ్‌పై సభాపతి వివరణ

న్యూఢిల్లీ, డిశంబరు 20: పార్లమెంటు సభ్యులుకానివారిపై ఆరోపణలు చెయబడినికి సభ్యులకు గల హక్కులు సమస్యపై వివిధ పార్టీల నాయకులు సూచనలు చేస్తూ సంతోషం కాగలదని సభాపతి శ్రీ జి. ఎస్. ఢిల్లాన్ మొన్న లోక్ సభలో అన్నారు. ఈ హక్కుల సమస్యపైన సభాపతి మొన్న ఒక రూలింగ్ ఇచ్చారు.

వివిధ పార్టీల నాయకులు చేసిన సూచనలు తాము, సభా నిబంధనల సంఘంవారు పరిశీలించడం జరుగుతుందని సభాపతి చెప్పారు.

తగిన ఆధారం లేకుండా అబుటివారిపై ఏ సభ్యుడు కూడా నిందారోపణలు మరియు ఆరోపణలు చేయరాదని శ్రీ ఢిల్లాన్ మొన్న తన తీర్పులో పేర్కొన్నారు. నిబంధన పద్ధతిలోని 353వ నిబంధన (ప్రకారం ఇది వరకటి నిబంధనల సంఘమూలను సమర్పించిన రెండు నివేదిక (ప్రకారం తాను ఈ విధంగా తీర్పు యిచ్చానని ఆయన నిన్న వివరించారు.

ఒక సభ్యుడు ఆరోపణలు చేయదలచుకుంటే సభాపతికి ముందుగానే తెలియజేసి సభలో అందుకు సంబంధించిన (ప్రకటన చేయవచ్చునని, ముందు నోటీసు లేకుండా చేయడానికి సభాపతి అనుమతి అవసరమని ఆయన అన్నారు.

పోలెండ్‌లో కొట్టాటలు, సమ్మెలు కొనసాగింపు

2 పటణాలలో కర్ఫ్యూ అమలు

స్టాక్‌హోమ్, డిసెంబరు 20 : పోలెండ్‌లోని బాల్టిక్ సముద్రతీర పట్టణమైన గెడెన్‌స్క్‌లో ఇంకా కొట్టాటలు జరుగుతున్నవని బుధవారం వచ్చింది.

పోలెండ్‌లోని మూడు పట్టణాలలోను ఇటీవల అల్లర్లు జరిగాయి. దేశంలో పరిస్థితిని అధికారులు ఇంకా అదుపులోకి తీసుకురాలేదని స్వీడిష్ వార్తా సంస్థ తెలిపింది.

గెడెన్‌స్క్ పట్టణంలో సమ్మెలు కొనసాగుతున్నవని, వేడరేవు కార్మికులు ఇంతవరకు పనులలోకి తిరిగి వెళ్లలేదని ఈ వార్తా సంస్థ వెల్లడించింది. ఈ సమ్మెలు ఆర్థిక కారణాలతో గాని రాజకీయ కారణాలతో జరగడం లేదని, గత వారంలో తీవ్రమైన సంఘర్షణలు జరిగిన గెడెన్‌స్క్, డాన్‌స్క్ పట్టణాలలో కర్ఫ్యూ తొలగించబడలేదని పేర్కొనబడింది.

స్వీడన్ నుంచి వార్తాకు వెళ్లిన నలుగురు స్వీడిష్ పర్యటకులను అక్కడి అధికారులు వెంటనే వెనుకకు పంపించివేశారు.

పోలెండ్‌లో పరిస్థితి ఇంకా కుదుటపడలేదని వార్సా రేడియో నిన్న రాత్రి (ప్రకటించింది.

దేశంలో వాస్తవిక పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి, (ప్రజల జీవన (ప్రమాణాలను పార్యమైనంత త్వరలో పెంచడానికి కృషి చేయవలసిన సమయం వచ్చినది వార్సా రేడియో వ్యాఖ్యాత చెప్పారు.

పాలశీతల కేంద్రాలు

రైతులకు కామధేనువు

కల్వకుర్తిలో మంత్రి వెంగళరావు వ

రాష్ట్ర వార్తలు

అమలాపురంలో ట్యూబెక్టమి శిబిరం

అమలాపురం, డిసెంబరు 20 : తూర్పు గోదావరి జిల్లా కాకినాడ ఆరోగ్య శాఖవారి ఆధ్వర్యమున అమలాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో ట్యూబెక్టమీ శిబిరంకు ప్రారంభోత్సవం అమలాపురం పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ శిరంగు కుక్కుటేశ్వర్రావు గారు. శ్రీ కుక్కుటేశ్వరరావు కేంద్రం యొక్క ప్రాముఖ్యతను గూర్చి వివరించి, ముఖ్యంగా సర్పంచ్‌లు సహకారము చేయవలసినదిగా కోరారు.

ఈ సందర్భమున జరిగిన సభకు జిల్లా వైద్య అధికారి అయిన డాక్టరు ఎస్. దేశాయ్ అధ్యక్షత వహించారు. శ్రీ డి. జగన్నాథరావు, జి. వెంకటేశ్వరరావు సమితి అధ్యక్షులకు, జిల్లా అధికారికి డాక్టరు పి. ఎస్. రావులను పూలమాలలు వేశారు. డాక్టరు జి. వెంకటేశ్వరరావు సభికులకు స్వాగతము పలికినారు. దేశాయి మాట్లాడుచూ శిబిరం 6, లేక 8 వారములు నడుచునదనియు జిల్లా కుటుంబనియంత్రణ ఉద్యమము మొట్ట మొదటిగా ఉన్నదనియు దేశములో రెండవదిగా ఉన్నదనియు చెప్పారు. ఇప్పటికే జిల్లాలో ఒక లక్ష ఆపరేషనులు జరిగిన పనియు ఇంకను ఒక లక్ష ఇరువది అయిదు వేలు జరుగవలసి ఉన్నదనియు, కోనసీమలో చాలా తక్కువగా ఉన్నదనియు, అందుచే ప్రజలు ముందుకు వచ్చి ఈ క్యాంపును బలపరచి ఎక్కువమంది వచ్చి ఆపరేషనులు చేయించుకుని దేశపురోభివృద్ధికి పాటుపడవలసినదిగా హెచ్చరించారు. ఇప్పటికే కోనసీమలో ఊబలంక, రాజోలులో కేంద్రములు ప్రారంభింపబడినవనియు ఇచ్చటనుకూడా ప్రారంభింపబడునని కావున కేంద్రమును సద్వినియోగపరచుకొనాలన్నారు. డాక్టరు పి. ఎస్. రావు ప్రసంగించారు.

డాక్టరు ఎం.ఎ. ఒబయ్య వందనసమర్పణము చేశారు.

తెనాలిలో డాక్టర్‌కు వీడ్కోలు

తెనాలి, డిసెంబరు 20: తెనాలి ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ ఆఫీసరుగా పని చేస్తున్న పి. వై. ఎస్. డా. లక్ష్మీపతిగారు న్యూయార్కులో ఉన్నత విద్య నిమిత్తం వెళ్లుచున్న సందర్భంలో తెనాలి రామలింగ్వేర పేటలోని యం. యస్. రాయి భవనంలో త్రివురనేని ఏ. జి. కె. భావికాన కేంద్రం వారి యాజమాన్యాన సురిణాల శివాచార్యులగారు వీడ్కోలు విందు సన్మానం చేశారు. యీ సందర్భంలో జరిగిన బహిరంగసభకు వి. యస్. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ యం. రామనాథరావుగారు అధ్యక్షత వహించారు. డా. యస్. లక్ష్మీపతిగార్కి శ్రీ అచ్యుతరాంగారు సన్మానపత్రం సమర్పించారు. డా. లక్ష్మీపతిగారు ప్రభుత్వ ఆసుపత్రిలో చేసిన సూర్పు మానవత్వ దృక్పథంతో రోగులకు ఆదరాభిమానాలతో ఉచిత రీతిని చికిత్స చేసినందుకు వారి సేవా నిరతిని ప్రస్తుతిస్తూ వర్యశ్రీ రెడ్డిబత్తుల రామిరెడ్డి (అసువత్రి సలహా సంఘ సభ్యులు) సూర్యదేవర మల్లికార్జునరావు, రావిపాటి ఆంజనేయులు, ధరణికోట రామలింగేశ్వరరావు, లాలాపాయక్ (క వి టీ సభ్యులు) తదితరులు మాట్లాడారు. శ్రీ త్రివురనేని ఎ.జి.కె. భావికాన కేంద్రం కార్యదర్శి శ్రీ మేకా సూర్యనారాయణగారు వందన సమర్పణ చేశారు. అనంతరం స్థానిక లయన్స్ క్లబ్బు శ్రీ దావులూరి రామమోహనరావుగారి అధ్యక్షతను డా. యస్. లక్ష్మీపతిగారికి సన్మానం జరిగినది. డా. లక్ష్మీపతిగారి సేవా నిరతిని గూర్చి పలువురు మాట్లాడారు. రాత్రికి శ్రీ అన్నపరపు మాణిక్యాంబరావు గారు డాక్టరుగారి గౌరవార్థం భోజనపుందు చేశారు.

ప్రిన్సిపల్ జిల్లా మున్సిఫ్‌కి వీడ్కోలు సన్మానం

తాడేపల్లిగూడెం, డిసెంబరు 20: తాడేపల్లిగూడెం న్యాయవాది సంఘమువారు 11వ తేదీన జరిపిన సర్వసభ్య సమావేశంలో, నూతన సంవత్సరమునకు, జరిగిన ఎన్నికకు, శ్రీ వి.వి. కె. పద్మనాభం అధ్యక్షులుగను శ్రీ యస్. వి. నారాయణరావు ఉపాధ్యక్షులుగను, శ్రీ యస్. వి. వి. కృష్ణారావు కార్యదర్శిగను, శ్రీ వి. కైలాసం, సంయుక్త కార్యదర్శిగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తాడేపల్లిగూడెం ప్రిన్సిపల్ డిస్ట్రిక్టు మున్సిఫ్, శ్రీ యస్. గాబ్‌జాన్ సికిందరాబాద్ ప్రథమ అడిషనల్ జడ్జిగా బదిలీఅయిన సందర్భమున న్యాయవాది సంఘం వారు ఆయనకు కోర్టు ఆవరణలో వీడ్కోలు విందొసగి సన్మానించారు.

అమలాపురం సమితి బడ్జెట్

అమలాపురం, డిశంబరు 19 : తూర్పు గోదావరిజిల్లా అమలాపురం పంచాయితీ సమావేశంలో భవన నిర్మాణములకు, రహదారులకు రు. 7,90,000, రోడ్లు మరమ్మత్తులకు 1,35,000, మంచినీటి సరఫరా పథకములకు 1,40,000, వ్యవసాయమునకు 1,05,000, నిమ్నజాతుల సంక్షేమ పథకములకు రు. 2,56,000 ప్రాథమిక పాటశాల భవన నిర్మాణములు, మరమ్మతులు వగైరాలకు రు. 2,95,000, పశువులకు కృత్రిమ గర్భోత్పత్తి కేంద్రములు నెలకొల్పుటకు మొదలగునాటికి రు. 25,000 మంజూరు చేశారు.

సమితి అధ్యక్షులు శ్రీ శిరంగు కుక్కుటేశ్వరరావు అధ్యక్షత వహించారు. బి.డి.ఒ. శ్రీ పల్లారి సీతారాజు 1970—71 సంవత్సరమునకు సవరణ బడ్జెట్ 1971—72 సంవత్సరపు అంచనాల బడ్జెట్టును సమర్పించారు.

సదరు సమావేశమునకు డాక్టరు ఎన్. దేశాయి, జిల్లా వైద్యము మరియు ఆరోగ్య శాఖాధికారి, మరియు డాక్టరు జి. వెంకటేశ్వరరావు డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి హాజరైనారు.

మైసూరులో వార్షిక పూరిత ప్రదర్శనలు

రైలుమార్గానికి నష్టం : మహాజన నివేదిక

అమలుకు ప్రజల విద్యార్థుల అందోళన

మైసూరు, డిసెంబరు 20: మహాజన్ సంఘం నివేదికను పార్లమెంటులో సమర్పించినందులకు నిరసనగా సరిహద్దు జిల్లాన బెల్గాం హుబ్లీ, బిజాపూర్, రాయచూరు జిల్లాల్లో అల్లర్లు జరిగాయి. ప్రదర్శకులు అనేక చోట్ల రైలు మార్గానికి నష్టం కలిగించారు.

ప్రదర్శకులలో అధిక సంఖ్యాకులు విద్యార్థులు. పలుచోట్ల రైలు పట్టాలను, టెలిఫోను స్తంభాలను పీకివేశారు. అశోక నగర్ పోలీసు స్టేషన్‌వద్ద పోలీసులు బెల్తాల నుపయోగించి ప్రదర్శకులను అదుపు చేశారు.

బీజాపూర్‌లో విద్యార్థులు యువకులు అధిక సంఖ్యాకులుగా వున్న 8 వేల మంది ప్రదర్శకుల గుంపు నగరంలో మరాటీ వ్రాతలను తార్డులను లాగి పారవేశారు. జిల్లా కొత్త కాంగ్రెసు కార్యాలయం పై తీవ్రంగా రాళ్లు రువ్వారు.

బెల్గాంలో కాలేజి విద్యార్థులు ఊరేగింపుగా పోయి పూనా—బెంగుళూరు రైలును నిలుపు చేశారు. సాయంత్రం రైలు స్టేషన్‌లో యీ రైలు ఆగి పోయింది. పోలీసుల పై రాళ్లు రువ్వారు.

రాయచూరులో హర్తాల్ జరిగింది. షాపులు, సినిమా హాళ్లు మూసి వేయబడ్డాయి. విద్యార్థులు ప్రదర్శనలు చేశారు.

బెంగుళూరులో కన్నడా, కావతిర్ సంఘం వారు ఎం. ఎల్. ఏ. నాగరాజ అధ్వర్యాన పెద్ద ప్రదర్శనలు జరిపారు. కాగడాల ఊరేగింపు జరిపారు. ప్ర నమంత్రి శ్రీమతి గాంధి గడ్డి బొమ్మను చేసి దగ్ధం చేశారు. బెంగుళూరు—పూనా మెయిలు హావేరీ వద్ద నిలుపుదేయబడ్డది.

కొత్త కాంగ్రెస్ శాసన సభాపక్ష సమావేశం

డిసెంబర్ 22 వ తేదీనాడు కొత్త కాంగ్రెసు శాసనసభా పక్షం సమావేశం కానున్నది. ఆ మర్నాడు మైసూరు అసెంబ్లీ అత్యవసర సమావేశం జరుగనున్న తరుణంలో యీ సమావేశం ఏర్పాటైంది. మైసూరు కొత్త కాంగ్రెసు ఎం. పి. లు కూడా యీ సభకు ఆహ్వానింపబడినారు.

హుబ్లీ, ధార్వార్‌లలో భారీయెత్తున అల్లర్లు

నిన్న హుబ్లీ, ధార్వార్‌లలో భారీ యెత్తున అల్లర్లు జరిగాయి. విద్యార్థులు జరిపిన ప్రదర్శనల ఫలితంగా ఈ రెండు పట్టణాలలో పాటశాలలు, కళాశాలలు మూసివేశారు.

హుబ్లీలో అనేక వందలమంది విద్యార్థులు రాళ్లు రువ్వగా కొద్దిగా లాఠీచార్జి జరిపినట్లు పోలీసులు చెప్పారు.

అనేక ప్రాంతాలలో టెలిఫోన్, టెలిగ్రాఫ్ తీగలు కత్తిరించారు. హుబ్లీ—పూనాల మధ్య టెలిఫోన్ సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి.

హుబ్లీ స్టేషన్‌లో ప్రదర్శకులు చాలా హెచ్చు సప్పాన్ని కలిగించారనీ, సిగ్నల్ పరికరాలకు తీవ్రమైన నష్ట కలిగించారనీ రైల్వే అధికారులు తెలియజేశారు.

నిన్న మధ్యాహ్నం అశోక్‌నగర్ పోస్టాఫీసు తగులబెట్టాలని ప్రదర్శకులు ప్రయత్నం చేసినట్లు హుబ్లీ నుండి అందిన వార్తలవల తెలుస్తున్నది.

ధార్వార్‌లో విద్యార్థి సంస్థలు నిన్న ఒక బహిరంగ సభ జరిపి తాము నిరవధికంగా సమ్మె జరుపగలమనీ, రాష్ట్రానికి వచ్చే కేంద్ర మంత్రులను బహిష్కరించగలమనీ ప్రకటించారు.

ప్రధాని దిష్టిబొమ్మ దగ్ధం

బెంగుళూరులోని జనసమ్మర్దమైన విధులగుండా శాసన సభ్యుడు శ్రీ విట్టల్ నాగరాజ నాయకత్వంలో కన్నడ చెలువలిగర్ సంఘంవారు నిన్న కాగడాల ఊరేగింపు జరిపారు.

ఆ తరువాత ప్రదర్శకులు ప్రధాని దిష్టి బొమ్మను తగులబెట్టారు.

బీజాపూరులో 8 వేల మంది విద్యార్థులు ఊరేగింపు జరిపారు. వారు ఊరేగింపు జరుపుతూనే కొత్త కాంగ్రెసు జిల్లా కార్యాలయంపై రాళ్లు రువ్వారు. మరాటీ బోర్డులను లాగివేశారు.

బెల్గాంలో విద్యార్థులు జ్యోతి కళాశాలపై దాడి జరిపి కిటికీ అద్దాలను పగులగొట్టారు. కార్యాలయంలోని సామానులను ధ్వంసంచేశారు. ఈ దాడి వలన మొత్తం 50 వేలరూపాయల నష్టం సంభవించి వుంటుందని అంచనా వేశారు.

ధార్వార్‌లోని ఆకాశవాణి కేంద్రంపై సుమారు 200 మంది విద్యార్థులు దాడి జరిపారు. వీరు కిటికీ అద్దాలను పగులగొట్టి, టెక్నికల్ సామానులను తగులబెట్టారు. విద్యార్థులు విసిరిన రాళ్లవలన స్టేషన్ డైరెక్టరు, అసిస్టెంటు ఇంజనీరు గాయపడ్డారు.

కేంద్రం చర్యకు నిరసనగా నిన్నటి కార్యక్రమాలను రద్దు చేయవలసిందన్న విద్యార్థుల కోరికను స్టేషన్ డైరెక్టర్ మన్నించనందున ప్రదర్శకులు పై విధంగా చేశారు.

హుబ్లీలోని అశోక్‌నగర్ రైల్వే గేటు వద్ద రాళ్లు రువ్వుతున్న విద్యార్థులను చెదరగొట్టటానికై పోలీసులు నిన్న కొద్దిగాలాఠీచార్జి జరిపారు.



అమెరికా మొదటి ఎక్స్—రే ఖగోళ పరిశోధన ఉపగ్రహం "నిక్స్‌ప్లోరర్—42" చిత్రం ఇది ఈ నెల 12 వ తేదీ భూమికక్ష్యలో పరిభ్రమణ ప్రారంభించింది. ఇది పసిఫిక్ మహాసముద్రంలోని గడ్డర్ అంతరిక్షయాన కేంద్రంనుంచి ప్రయోగించబడింది. శ్రీమతి మార్గోలిట్ పుస్సెండ్ ఈ పథకం మేనేజర్.

తెలంగాణా ప్రాంతీయ సంఘానికి హెచ్చు అధికారాలు

కొత్తకాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సభలో

అక్బర్ అలీఖాన్ ప్రభృతుల సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 20 : ప్రాంతీయ సంఘానికి హెచ్చు అధికారాలను ఇచ్చి, తెలంగాణా ఆర్థికాభివృద్ధిని శీఘ్రతరం చేయడమే తెలంగాణా సమస్యకు పరిష్కార మార్గమని కొత్త కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో శ్రీ అక్బర్ అలీఖాన్ ప్రభృతులు చెప్పారు.

నిన్నరాత్రి జరిగిన యీ పార్టీ సమావేశంలో శ్రీమతి సంగం లక్ష్మీబాయి ప్రత్యేక తెలంగాణా సమస్యను ప్రస్తావించి, యీ విషయాన్ని ప్రభుత్వం పరిశీలించాలని కోరారు.

శ్రీమతి గాంధి సభ్యుల నుద్దేశించి మాట్లాడుతూ పార్టీని పటిష్టం చేసే క్రమంలో కట్టుబడి ఉండవలసినదిగా విజ్ఞప్తి చేశారు. తమ తమ నియోజక వర్గాల అవసరాలను తీర్చడానికి కృషి చేయవలసినదిగా కొన్ని సమయాలలో ప్రజలను కష్టాలు పడడంతో కష్టాలు వచ్చినప్పుడు వాటిని తీర్చడానికి వీలైనంత వరకు తోడ్పడవలసిందని చెప్పారు.

మతతత్వ శక్తులు, యథాతథంగా ఉన్న ఆర్థిక పరిస్థితి కలియడంవల్ల పార్టీకి, ప్రభుత్వానికి చిక్కులు ఏర్పడుతున్నాయనీ, కాని సభ్యులు సమైక్యతతో కృషి చేయాలనీ అన్నారు.

దేశంలో పారిశ్రామిక రంగం పరిస్థితి బాగున్నదంటూ, మనదేశంలోని నిపుణులే కాక ఇతర దేశాలలోని వారు కూడా ఇదే అభిప్రాయం ఉన్నారన్నారు. పారిశ్రామిక లైసెన్సు, కంట్రోలు విధానంవల్ల పెట్టుబడులకు తామ ముందుకు రాలేక పోతున్నామని పారిశ్రామికవేత్తలు చెప్పారని, యీ విధాన్ని యిదివరకే సరళం చేశామనీ అన్నారు.

—:o:—

తూర్పు ప్రాంతంలో 100 కొత్త బ్యాంకు కార్యాలయాలు

కలకత్తా, డిసెంబరు 20 : ఇంత వరకు బ్యాంకులు లేని ప్రాంతాలలో 1971 సంవత్సరం మొదటి అరు నెలల్లోనూ 100 కార్యాలయాలు ఏర్పాటు చేయటానికి రిజర్వు బ్యాంకు ఒక కార్యక్రమాన్ని రూపొందించింది. ఈ బ్యాంకులు ముఖ్యంగా పశ్చిమ బెంగాల్, త్రిపుర అస్సాంలోని వెనుకబడిన జిల్లాలలో ఏర్పాటు అవుతాయి.

బ్యాంకులు తూర్పు ప్రాంతంలో జరిపిన సర్వే ఫలితాలు ఆధారంగా ఆయా బ్యాంకర్లతో చర్చలు జరిపి రిజర్వు బ్యాంకు యీ కార్యక్రమాన్ని రూపొందించిందని బ్యాంకు ప్రతినిధి తెలియ జేశారు.

కొత్త కార్యాలయాలలో 73 కార్యాలయాలు పశ్చిమ బెంగాల్‌లోనూ, 23 అస్సాంలోనూ, 6 త్రిపురలోనూ ఏర్పాటు కాగలవని ఆయన తెలిపారు. ప్రస్తుతం పశ్చిమ బెంగాల్‌లో 350, అస్సాంలో 117, త్రిపురలో 9 బ్యాంకు కార్యాలయాలు ఉన్నాయి.

కత్తిపోట్లకు గురైన మాజీ న్యాయమూర్తి పరిస్థితి విషమం

కలకత్తాలో సంఘటన : హత్యలపై దర్యాప్తు

జరిపే ముఖర్జీపై దుండగుల అఘాయిత్యం

కలకత్తా, డిసెంబరు 20 : నిన్న కత్తిపోట్లకు గురిఅయిన కలకత్తా హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ టి. డి. ముఖర్జీ పరిస్థితి విషమంగా ఉంది. నిన్న ఆయనకు రెండుసార్లు అపరేషన్ చేశారు. ఆయనకు తొడపై బలమైన గాయాలు తగిలాయి.

యిటీవల బరాన్ ప్రాంతంలో 8 మందిని హత్య చేయడంపై దర్యాప్తుకు శ్రీ ముఖర్జీని ఏకసభ్య విచారణ సంఘం సభ్యుడుగా నియమించారు.

దక్షిణ కలకత్తాలోని ధాకురియా సరస్సు వద్దకు నిన్న ఉదయం షికారుకు వెళ్లిన సమయంలో శ్రీ ముఖర్జీ మీపై కత్తితో పొడిచారని అదనపు పోలీసు కమిషనర్ శ్రీ సుశీల్ చౌదురి చెప్పారు.

ఆయనను ఆసుపత్రిలో చేర్చారు. వెంటనే ఆయనకు ఆపరేషన్ చేశారు.

నిన్న ఉదయం శ్రీ ముఖర్జీ వెంట ఒక ఐ. ఏ. ఎస్. ఆఫీసరు ఒకరు వెళ్లారనీ, దుండగులు ఆయన నిరోధించబోగా వారాయనను నెట్టివేశారనీ పోలీసులు చెప్పారు.

పోలీసుకమిషనర్ శ్రీ రంజిత్‌గుప్తా సహా సీనియర్ పోలీసు అధికారులు యీ సంఘటన జరిగిన ప్రాంతానికి వెళ్లారు.

నిన్న సాయంకాలం వరకు కలకత్తాలోను, శివార్లలోను జరిగిన నలు సంఘటనలలో ఒక వ్యక్తి చనిపోయాడు. కలకత్తా విశ్వవిద్యాలయం ఫ్యూర్ ఫిజిక్స్ విభాగం ఆచార్యుడు సతీష్‌చంద్రభట్టాచార్య సహా మరో ముగ్గురికి కత్తిపోట్లు తగిలాయి.

నక్సలైట్లని అనుమానించబడే కొందరు యువకులు నిన్న శ్రీ భట్టాచార్య గదిలోకి వెళ్లి, కత్తితో పొడిచారు. దుండగులను నిరోధించడానికి ప్రయత్నించిన రేడియోటెరీ అసిస్టెంట్‌కుకూడా కత్తి పోట్లు తగిలాయి. ఇద్దరిని ఆసుపత్రిలో చేర్చారు.

కలకత్తా విశ్వవిద్యాలయ సిండికేట్ యీ దురాగతాన్ని ఖండించి, ఇందుకు నిరసనగా నేడు, సోమవారము జరుగవలసిన పరీక్షలను వాయిదా వేసింది.

ఒక ప్లాస్టిక్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ఒక కార్మికుని శవాన్ని బాగ్ బజార్‌లో నిన్న పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్మికుని దేహంపై పలుచోట్ల కత్తిపోట్లు ఉన్నాయి.

కలకత్తాకు నూరు కిలోమీటర్ల దూరంలోని ఖర్గపూర్‌లో దుండగులు కొందరు ఒక బస్సును తగులబెట్టారు. మరో కారుకు నిప్పంటించారు.

మరో దుండగుల ముఠా రెవిన్యూ పి. డబ్ల్యు. డి., విద్యుచ్ఛక్తి బోర్డు కార్యాలయాలపై దాడులు జరిపి, కొన్ని రికార్డులను, సామగ్రిని తగులబెట్టారు.

సంకీర్ణ ప్రభుత్వం తప్ప మార్గంలేదు

(1 వ పేజీ తరువాయి

స్వాన్య పరిరక్షణ అన్న పార్టీలకు సామాన్య ధర్మము. ఆ సమస్య మీదనే అందరం పరుస్తున్నామన్నారు.

అన్ని పార్టీలు తప్పుడు వ్యాఖ్యానం చేస్తున్నారని కొందరు అంటున్నారని ఒకరు శ్రీ రంగా విస్మిస్తే, ఒకముఖ్యమంత్రి మాత్రమే తన వ్యక్తిగత అభిప్రాయమని మాట్లాడుతున్నారని, మంత్రిగాఉన్నవారు వ్యక్తిగత అభిప్రాయాలను ప్రకటించటం తగదని తాము హెచ్చరించామన్నారు.

ఆ పార్టీ విషయంలో వాస్తవం కలిగించకోటం అన్న ప్రసక్తి అంగీకరిస్తే ఎంత వరకు అనేది ఒకరు నిర్ణయించేది కాదన్నారు. ఒకరు 5 సేంలు మరొకరు 3 పైసే అనబడ్డారన్నారు. ఇదివరకే వ్యక్తుల ఆస్తి పరిమితి యిప్పుడు కుటుంబ ఆస్తి పరిమితిగా బాధించాలనే అభిప్రాయం ప్రచారం చేస్తున్నారని, మరొకరు యింకా తగ్గిద్దామనవచ్చునన్నారు.

తెలంగాణా విషయమై అడిగిన ప్రశ్నకు రెండు రాష్ట్రాలు ఉండటం మంచిదని అనేక సంవత్సరాల క్రితమే తమ అభిప్రాయాన్ని ప్రకటించామని, హిందీ మాట్లాడే వారికి 6 రాష్ట్రాలు, మహారాష్ట్ర బాష మాట్లాడే వారికి 2 రాష్ట్రాలు ఉన్నప్పుడు తెలుగు మాట్లాడే వారికి 2 రాష్ట్రాలు ఉంటే తప్పేమిటి అన్నారు. ఈ ఉద్యమం రాజకీయ సాంస్కృతికి చరిత్రలో విపరీతమైన ఖిన్నత్వం ఉందని ఇంత త్వరగా దాన్ని పోగొట్టలేమన్నారు.

ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీ పి. పుల్లయ్య అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ పి. వెంకట్రావు స్వాగతం పలికారు. సంయుక్త కార్యదర్శి శ్రీ బి. వెంకటరావు వందన సమర్పణ చేశారు.

మంత్రులపై విచారణ

నిన్న సాయంత్రం ఘంటసాల గ్రామంలో శ్రీ రంగా పత్రికా గోష్ఠి నిర్వహించారు. అందులో లోక్ సభలో పర్యిస్తున్న అంశాన్ని వివరిస్తూ మన రాష్ట్రంలో నలుగురు మంత్రులపై హైకోర్టు వారు అవినీతి ఆరోపణలు చేసినప్పుడు పబ్లిక్‌అకౌంట్సు కమిటీ ఒక మంత్రి కేంద్ర ప్రభుత్వ డబ్బును దుర్వినియోగం చేశారని పేర్కొన్నప్పుడు ఆ మంత్రులను యింకా మనం ఊరేగించుకోటమా? అని ప్రశ్నించారు. వారిపై విచారణ జరపడానికి విచారణ కమిషన్‌ను నియమించాలని రాష్ట్రపతికి విన్నవం చేయటం జరిగిందని ఆ విధంగా కమిషన్ నియమించాలని ఆయన తెలిపారు. ప్రస్తుతం పశ్చిమ బెంగాల్‌లో 350, అస్సాంలో 117, త్రిపురలో 9 బ్యాంకు కార్యాలయాలు ఉన్నాయి.

కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలన్నారు.

వంకాయల ప్రాజెక్టు వల్ల ప్రజలలో భాగం కాక పోటం విచారకరం. దాన్ని కరువు జిల్లాల ప్రాజెక్టుగా పరిగణించి కేంద్ర ప్రభుత్వం దాని నిర్వహణకు ప్రత్యేక నిధి సమకూర్చాలని కోరామని అందుకు కేంద్ర పిటి పాలనల సంస్థ అంగీకరించటం జరిగిందన్నారు.

అయితే దానికంటు స్థానిక పిసి రాష్ట్ర ముఖ్యమంత్రి ఆ ప్రాజెక్టు నిరోధించిన ప్రతి కారణం వంకాయనికి 6 నెలలు తీసుకున్నారని కేంద్ర ప్రభుత్వ అమోదం పొందవలసి ఉన్నదని ఆరోపించారు. కంకర స్థానమ్మపుడు 50 లక్షలు నిధులు చేస్తామని, తరువాత దమ్మపుడు 60 లక్షల రూపాయలు ఖర్చుపెట్టామని చెప్పి ఉన్నపుడు యిప్పటికి 3 లక్షల రూపాయలకు లోపు మాత్రమే ఖర్చు చేయటం జరిగిందని పని అయిన దాన్ని ఇప్పటి ఖర్చు పెట్టటం జరుగుతుందని ప్రకటించటం ఆశ్చర్యకరంగా ఉందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం విపరీతమైన ఆలస్యం చేయటమే దీనికంతా కారణం అన్నారు.

రైతుల పట్ల ధ్యానం అంతా కొంటామని వాగ్దానం చేసి ఆపరేషన్, గోదాంలు రెడ్డుపోవాలని, రైతులను బలవంతం చేస్తున్నారని, అందువల్ల రైతులకు ఆశాభంగం కలుగుతున్నదన్నారు. దబ్బు చెల్లింపటంలో పెద్దగా జాప్యం జరుగుతున్నదని చిన్న రైతులను నిర్లక్ష్యం చేయటం జరుగుతున్నదన్నారు.

ప్రమాణ పత్రాలు కేంద్రాలు యింకా ఎక్కువ సంఖ్యలో ఉండటం అవసరమన్నారు.

మంత్రులు తరచు పర్యటనలు చేస్తూ విజయవాడ, కర్నూలు, విశాఖపట్టణం, నెల్లూరు వంటి ముఖ్య కేంద్రాలలో పేపర్లవారిని పిలవటం చేస్తున్నారని, తమ రాజకీయ పార్టీ మాటా ప్రయోజనానికే ఎక్కువ ప్రాముఖ్యత యిచ్చి పరిపాలన బాధ్యతను విస్మరిస్తున్నారని హెచ్చరించారు.

నిరు ఆయా జిల్లాలకు మంత్రులా లేక ఆయా శాఖలకు మంత్రులా అని కూడా ప్రజలు అడగటం జరుగుతోందని యిది ప్రజాస్వామ్యం విస్తరిటికే కాదని, తుక్కిందులైన పంచాయితీ రాజ్యం అన్నారు.

రాజభరణాలు

సుప్రీం కోర్టు వారి తీర్పు అనంతరం శ్రీమతి ఇందిరాగాంధి ప్రభుత్వం అస్తిపై నగ ప్రాథమిక హక్కులపైనే దాడి జరుపుతుందని ప్రజలలో ఆందోళన బయలు దేరుతుందని గతంలో అనేక తప్పుడు సలహాలు పాటించి తెలివి తక్కువ మనలను చేసిన రీత్యా యిప్పుడు కూడా అవకతవక సలహాలకు ఆమె లోబడి పోతుందేమో అన్న భయం కలుగుతుందన్నారు.

అందువల్లనే ప్రజలు ప్రాథమిక హక్కుల సంరక్షణాద్యమానికి అండ దండలుగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

విజయవాడలో జనవరి ఆరులోనో పీఠ్రనరి మొదటి వారంలోనో భారీ ఎత్తున ప్రాథమిక హక్కుల సంరక్షణసమావేశ జరుపుతున్నందుకు శ్రీ రంగా తన సంతోషాన్ని ప్రకటించారు.

మధ్యంతర ఎన్నికలు

ఈ రోజు అతి ముఖ్యమైన సమస్య దేశాన్ని పునర్నిర్మాణం చేయటం కమ్యూనిస్టుల నుండి, ఇందిరాగాంధి ప్రభుత్వం నుండి రక్షించటమే. అందువల్లనే ఎన్నికలు వీలైనంత త్వరలో జరగాలని కోరుతున్నారు.

—:o:—

న్యూఢిల్లీ, డిసెంబరు 20 : భారత ప్రధాన న్యాయమూర్తి పదవినుంచి ఈ వారం రిటైరైన శ్రీ ఎం. హిదయతుల్లా, ఆయన పత్నీ సుణి, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీని నిన్న కలుసుకున్నారు.

ఫ్రెంచి ధోరణిలో పార్టీభావానికి సోపానం
బీహైవ్ బ్రాందీ స్వారస్యం!

ఫ్రాంసు దేశపు బంగారు సూర్యరశ్మిలో పండే చక్కని
తెల్ల ద్రాక్షపండ్ల నుంచి బీహైవ్ బ్రాందీ మజాగల రుచి లభిస్తుంది

ఒక శతాబ్దంపైగా బీహైవ్ బ్రాందీ ఫ్రాంసులో పార్టీలను చైతన్యవంతం చేసింది. దీనిని ఫ్రెంచి వారు స్వచ్ఛంగా గాని లేక సోడాతో గాని లేక గుట్టలపైన త్రాగుటకు ఇష్టపడతారు మైమరపించే కాక్‌టెయిల్స్. భోజనానికి ముందుగా గాని లేక తర్వాత గాని. ఏకాంతంలోనూ, ప్రజా సాహచర్యంలోను. ఎన్ని రకాలుగా దానిని మీరు ఆస్వాదించి ఆనందించగలరో తెలుసుకోండి.
ఫ్రాంసు నుంచి దిగుమతి చేయబడిన హైబుకే బ్రాందీ కాన్సెంట్రేట్‌తో మేళవింపబడి ఇప్పుడు బీహైవ్ బ్రాందీ భారతదేశంలో తయారుచేయబడుతున్నది. పంద సంవత్సరాలకు పైగా ప్రెంచివారు దాసోహం అంటున్న మజా రుచి కల్పించేందుకు.
ఫ్రాంసులో దీనిని 'జ్వలించే వైన్' అని అంటారు. మీ పార్టీలను బీహైవ్‌తో అందర్ జిలుగుడా ప్రజ్వరిల్లనీయండి.

బీహైవ్ బ్రాందీ
రుచితో ఫ్రాంసులో మీ విహారం.

రైతు ఉద్యమానికి ప్రతిబింబం

గొర్రెపాటికి ఘంటసాల సంతాప సభలో రంగా, భృతుల జోహారు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

మంటపాల, డిసెంబరు 20: దేశంలో రైతు ఉద్యమం, వ్యవసాయ కార్మిక ఉద్యమం వున్న చోటల్లా స్వర్గీయ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య ఆత్మ ప్రతిబింబిస్తూనే వుంటుందని లోక్‌సభలో స్వతంత్రపార్టీ నాయకులు ఆచార్య రంగా నిన్న ఇక్కడ జోహార్లు సమర్పించారు.

శ్రీ గొర్రెపాటి వంటి రైతు సేవకుల కృషి వల్లనే యీ నాడు రైతులు పండించిన ధాన్యానికి కనీస ధర నిర్ణయించబడింది. వ్యవసాయ కార్మికులకు కూడా కనీస వేతనాలు నిర్ణయించబడ్డాయి. సోషలిస్టు సమాజ నిర్మాణం కోసం ఆరాటపడుతున్న కాంగ్రెసు మంత్రులు యింతవరకు వాటిని అమలు చేయలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

కిసాన్ వెంకటసుబ్బయ్య మరణానికి నిన్న సాయంత్రం యిక్కడ గోపాలస్వామి దేవాలయం ముందున్న బహిరంగ స్థలంలో గాంధిజి, కమ్యూనిస్టు విగ్రహాల మధ్యలో బ్రహ్మాండమయిన సంతాప సభ జరిగింది. ఆంధ్రప్రదేశ్ స్వతంత్ర పార్టీ అధ్యక్షులు శ్రీ గొట్ట లచ్చన్న అధ్యక్షతన జరిగిన యీ సంతాప సభకు గ్రామ ప్రజలందరు స్త్రీలు పురుషులే కాక, ఆంధ్ర దేశంలోని అనేక ప్రాంతాల నుండి స్వతంత్ర పార్టీ నాయకులు, కార్యకర్తలు విచ్చేశారు.

కృష్ణాజిల్లా స్వతంత్ర పార్టీ కార్యదర్శి శ్రీ బి. వెంకటేశ్వరరెడ్డి స్వాగతం పలికారు.

శ్రీ లచ్చన్న

జి. లచ్చన్న తమ ప్రసంగంలో దేశంలో బాపూజీ ప్రారంభించిన ఉద్యమంలో సతీ సమేతంగా పాల్గొని కృష్ణాజిల్లా మంటపాల భారత దేశంలో ఒక పేరుప్రతిష్టగల గ్రామముగా కృషి చేసిన వెంకట సుబ్బయ్య 50 సంవత్సరాల ప్రజా సేవ ముగించుకుని మనల్ని విడిచి వెళ్లి పోయారు.

రైతు కూలి ఉద్యమాన్ని ఎవరు ఎన్ని మార్గాల, ప్రక్క మార్గాన, పొరపాటుమార్గాన మరలించినా ఆయన ఏ మాత్రం చలించకుండా నిండుకుండలాగా సహచరుల పరస్పర సంఘర్షణను చక్కదిద్దు కుంటూ ఉద్యమాన్ని నడుపుకుంటూ వచ్చారన్నారు.

వెంకటసుబ్బయ్యను గురించి రాష్ట్రవ్యాప్తంగా ఇంతమంది ఆందోళన చెందటం ఎందుకో గుర్తిస్తే ఆయన జీవితం సార్థకత చెందుతుంది. కన్నీళ్లు విడవటం సంతాపంకాదు. ఆయన నమ్మిన సిద్ధాంతాల పట్ల, ఆయన అనుసరించిన విధానంపట్ల మనం ప్రదర్శించే నైష్ఠురితో మన సంతాప స్వరూపం ప్రకటితమవుతుంది. వెంట సుబ్బయ్య లేని లోటుతీర్చ టానికి ఈ సభ ఉపయోగపడాలి. అయినలోటు తీర్చలేము. నిజమే నూటికినూరుపాళ్లు వెంకట సుబ్బయ్యలాంటి ప్రజాసేవకుని వనం సృష్టించ వీలుకలేకపోయినా, ఆయన అడుగుజాడలో నడవగల యువతరాన్ని తయారు చేసుకోగలిగితే ఆయనకు శాశ్వతంగా ఆత్మశాంతి లభించ చేయగలుగుతుంది. ఆంధ్రజాతి భవిష్యత్‌రూపు రేఖలు దిద్దగల కార్యకర్తలను తయారు చేసుకోవాలి. మన భవిష్యత్తు అంధకార బంధురము. 1972 సంవత్సరము ప్రజలకు భవిష్యత్తు ఉందా లేక శాశ్వత బానిసత్వమా అనేది తేల్చి చెప్తుందని నా నమ్మకం.

రైతులూ వేరు, కూలీలు వేరు అని పరస్పరవిద్వేషాలను రేకెత్తించే ఈ రోజులలో వీరుభయుల మధ్య సామరస్యం సాధించటం అవసరమని ఋజువుచేసింది. ఈ సభ కార్యకర్తలకు ఇది అగ్ని పరీక్ష సమయం.

అచార్య రంగా

ఇది కేవలం ఘంటసాలలో జరుగుతున్న సభకాదు. ఆంధ్ర దేశంలోని రైతాంగం తరపున జరుగుతున్న సభ. వివిధ జిల్లాలనుండి వచ్చిన రైతు సేవకులు వచ్చి పాల్గొన్నారు. అందరికి భారత రైతు ఉద్యమం తరపున అభినందనలు అందజేస్తున్నాను. వారిని వ్రతికమ దీక్షతో నిర్వహించారు గొర్రెపాటి.

ఒక్కవాహిని పత్రికనేకాదు. రైతుని రక్షించాలని కృషి చేస్తున్న వారపత్రికల నన్నిటిని పోషించాలి. వెంకట సుబ్బయ్య కన్న నేను ఏమి అధికంగాలేను. రైతులు అనుకుంటే చాలదు. కార్మికులు, బుద్ధి జీవులు, కళాకారులు అందరు కలిసిన ప్రజారాజ్యం కావాలి. అది వస్తోంది. దారిలో వుంది. కాని పోగొట్టుకుంటామేమోనని భయం. ఇటువంటి రష్యాలో లేదు. నిజంగా శోషింపచేసే పద్ధతి పోవాలి. ప్రజాస్వామ్యంగా రైతులు తమను తాము రక్షించుకు పరయత్నం కనిపించటం లేదు. గొర్రెపాటికి నేను చెప్పనిదిలేదు. మంత్రి పదవు లన్నింటిలో దేశంలో బయలు దేరింది. మద్రాసు కర్నూలులో, ఢిల్లీలో బాపూజీ వున్నప్పుడు, వండి కార్డర్ పటేల్ వున్నప్పుడు, వండి గా పూర్తి అధికారంలో వున్న లోపాలకు మంత్రి పదవి వద్దన్నాను. ఇక గొర్రెపాటి ఆలోచిస్తాడు ?

కంట్రోళ్ళు తొలగాలన్నారు పండితనెహ్రూ. రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోకూడదు. వారిని బలవంతంగా చేసే విధానం అమలు చేస్తుంటే గొర్రెపాటి పలహాతో కంట్రోళ్లు తొలగితే మంత్రి పదవి వద్దనుకున్నాడు. అందువల్ల గొర్రెపాటి ఏ పదవి వద్దనుకున్నారు.

అఖిలభారతంలో ఒక్క సిద్ధాంతం మీద మంత్రి పదవిని విసర్జించింది ఒక్క లచ్చన్నే. అలాగే జిల్లా బోర్డు ఉపాధ్యక్షులుగా వున్న వెంకటసుబ్బయ్య మరే పదవి కోరలేదు.

రైతులకు ప్రభుత్వ చట్టం ద్వారా హక్కు కలిగినప్పుడు కాంగ్రెసులోని రైతుల పక్షం నిలిగి వుంటే రైతుల పరిస్థితి [illegible] హైదరాబాద్ బి. కేంద్రం ప్రవరం

లోక్‌సభ సంసా కాంగ్రెసు పార్టీ

ప్రధాన కార్యదర్శిగా తిరిగి శివనారాయణ్

న్యూఢిల్లీ, డిసెంబరు 20: లోక్ సభలో సంస్థా కాంగ్రెసు పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శిగా శ్రీ శివనారాయణ్ తిరిగి నియుక్తులయ్యారు.

పార్టీ నాయకుడు డాక్టర్ రామ్ సుభాగ్ సింగ్ ఈ విషయం ప్రకటించారు.

కొత్త కాంగ్రెసుతో సమైక్యతకై ఇటీవల ప్రయత్నించిన ముగ్గురు సభ్యులలో శ్రీ శివనారాయణ్ ఒకరు. కావడంచేత ప్రధాన కార్యదర్శిగా ఆయన కొనసాగడం పట్ల పార్టీలో ఒకవర్గంవారు వ్యతిరేకంగా ఉన్నారు.

శ్రీ శివనారాయణ్‌కు అయనను విమర్శిస్తున్న శ్రీమతి సుచేత కృపలానీ, శ్రీమతి శారదా ముఖర్జీ, శ్రీమతి యశోదారెడ్డి ప్రభృతులకు మధ్య కొంతకాలంగా బాహాటంగా వాద ప్రతివాదాలు జరుగుతున్నాయి.

కలకత్తా, డిసెంబరు 20: 24 పరగణాల జిల్లాలోని బరాసత్ ప్రాంతంలో ఎనిమిది మంది వ్యక్తుల మృతికి దారి తీసిన పరిస్థితుల గురించి దర్యాప్తు జరుపడానికి కలకత్తా హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి శ్రీ టి. ఎస్. ముఖర్జీ నాయకత్వాన ఏకసభ్య విచారణ సంఘాన్ని మొన్న ఏర్పాటు చేశారు.

గత నవంబరు 20: బరాసత్ ప్రాంతంలో ఎనిమిది మంది యువకుల మృతదేహాలు కన్పించిన సంగతి పాఠకులకు విదితమే.

కొత్తకాంగ్రెసు ఎన్నికలు పూర్తయింది

కార్యవర్గ నిర్ణయం: పార్టీ కార్యదర్శి వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 20: కొత్త కాంగ్రెసులో ఈ నెలాఖరులో జరగవలసిన ఎన్నికలను, పార్టీ కార్యవర్గం నిన్న రాత్రి నిరవధికంగా వాయిదా వేసింది.

దీని అర్థం పార్టీ అధ్యక్షుడు శ్రీ జగ్జీవన్ రామ్ సహా, కార్యనిర్వహణాధికారులందరూ ప్రస్తుత పదవులలో కొనసాగుతారన్నమాట.

పార్టీ ఎన్నికలు వాయిదా పడిన కారణంగా, వచ్చే ఫిబ్రవరిలో వారణాసిలో జరపాలనుకున్న పార్టీ మహాసభకూడా జరుగదు.

భారీసంఖ్యలో పార్టీలో తిరిగి చేరుతున్నకార్యకర్తలకు ప్రాతినిధ్యం కల్పించే దృష్టితోనూ, పార్టీ ఎన్నికల చిత్రం కేవలం ఎన్నికల ప్రధాన అధికారి నిబంధనలో ఉండటం దృష్ట్యా నూతన నిర్ణయం జరిగిందని పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. పి. శర్మ పత్రికా విలేకరులకు చెప్పారు.

పార్టీ ఎన్నికల చిత్రం విషయంలో తీర్పు తమ పార్టీకి అనుకూలంగా వస్తే, చాలా మంది పార్టీలో చేరవచ్చునని ఆయన అన్నారు.

అయితే మధ్యంతర ఎన్నికల సమస్యపై ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకునేందుకే ఈ నిర్ణయం జరిగిందని ఒక్కడ రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు.

త్వరలో మధ్యంతర ఎన్నికలు జరిగే సమస్య కార్యవర్గ సమావేశంలో ప్రస్తావనకు రాకపోయినప్పటికీ, జనవరి 31 వ తేదీన రావలసిన ఎన్నికలను ప్రారంభించి తరువాత, ప్రభుత్వం మధ్యంతర ఎన్నికల జరిపించాలనుకున్నా, పార్టీ అందుకు సిద్ధపడాలనుకున్నట్లు తెల్పారు.

అప్పుడు మధ్యలో పార్టీ ఎన్నికలను తాత్కాలికంగా నిల్పి వేయడం ఒక్కటే మార్గం అవుతుంది. కాని అప్పటికే పార్టీలో దాదాపు ప్రతి స్థాయిలోను వివాదాలను రెచ్చగొట్టినట్లు అవుతుంది. మధ్యంతర ఎన్నికలు జరగాలన్న నిర్ణయం తీసుకునేప్పుడు ఈ వివాదాలు పార్టీకి ప్రయోజనకరంకావు.

మధ్యంతర ఎన్నికలు జరుగనున్నాయా అని పార్టీ అధ్యక్షుడు శ్రీ జగ్జీవన్‌రామ్‌ను ప్రశ్నించగా, ఆ విషయమై బుర్రచెడగొట్టుకోకండి అని ఆయన ముక్తసరిగా సమాధానం చెప్పారు.

బీహార్ పరిస్థితిపై వాడి వర్గం చర్చ

న్యూఢిల్లీ, డిసెంబరు 20: కొత్త కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో నిన్న రాత్రి బీహార్‌లో రాజకీయ పరిస్థితి చర్చకు వచ్చింది. శ్రీ పరోగ్ర రెడ్డి ప్రభుత్వ ఏర్పాటు తరువాత అక్కడి పరిస్థితులపై చర్చించారు. అయితే బీహార్‌లో పార్టీ విధానానికి సంబంధించి ఎటువంటి నిర్ణయం తీసుకోడం జరుగలేదు. అక్కడి పరిస్థితులు కొన్ని రోజులు గమనించాలి అని కార్యవర్గం భావించింది.

మాజీ పార్టీ తరఫున ఒక దూత బీహార్‌కు వెళ్లి అక్కడి రాజకీయ స్థితిగతులను పరిశీలించాలనీ లేదా బీహార్ నాయకులను ఢిల్లీకి పిలిపించి చర్చలు జరపడం గాని జరగుతుంది.

ప్రధాన మంత్రి ఇందిరా గాంధి

మధ్యంతర ఎన్నికలు త్వరలో జరగవని చెప్పడం కష్టం

కొత్తకాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధానమంత్రి వ్యాఖ్య

న్యూఢిల్లీ, డిసెంబరు 20: త్వరలో మధ్యంతర ఎన్నికలు జరిగేది లేనిదీ చెప్పడం కష్టమని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి నిన్న ఇక్కడ తమ పార్టీ సభ్యులకు చెప్పారు. ఈ సమస్యపై ఒక నిర్ణయానికి వచ్చే ముందు దేశ పరిస్థితిని గూర్చి చాలా మందితో చర్చించవలసి ఉంటుందని కూడా శ్రీమతి గాంధి కొత్త కాంగ్రెసు పార్లమెంటరీపార్టీలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ అన్నారు.

రాజభరణాల సమస్యను ప్రస్తావించి, ఈ సందర్భంలో సుప్రీం కోర్టు తీర్పును జాగ్రత్తగా పరిశీలించడం జరుగుతోందనీ, ఇందులో అనేక జటిల సమస్యలు ఇమిడి ఉన్నాయనీ, వాటినుంచి ఒక మార్గాన్ని కనుగొనవలసి ఉన్నదనీ ఆమె తెల్పారు.

మాజీ సంస్థానాధీశులకు నష్టపరిహారం చెల్లించనున్నట్లు ప్రభుత్వం నిర్ణయం చేసి ఉన్నదని, రాష్ట్రపతి, దేశీయాంగశాఖ మాజీ మంత్రి చేసిన ప్రసంగాలను బట్టి ఈ విషయం స్పష్టమవుతోందనీ, ఇది తాత్కాలిక భత్యం చెల్లింపు సమస్యకాదనీ కూడా ఆమె అన్నారు.

మాజీ సంస్థానాధీశుల ప్రతినిధులతో మొన్న రాత్రి తాము జరిపిన సమావేశాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ, రాజభరణాల రద్దు విషయమై మాజీ సంస్థానాధీశులతో ఇంకా ఎలాంటి మంతనాలు ప్రారంభం కాలేదని శ్రీమతి గాంధి చెప్పారు.

ధరంగ్రాధ, బరోడా సంస్థానాధీశులు, భోపాల్ బేగం మొన్న శ్రీమతి గాంధిని కలుసుకున్నారు. రాజ భరణాల సమస్యపై ప్రభుత్వంతో పరిష్కారానికి రావడానికై చర్చలు జరిపేందుకు మాజీ సంస్థానాధీశుల సంఘం సుముఖంగా ఉన్నట్లు వారు చెప్పారని తెలిసింది.

రాజ్యాంగ సవరణలను పరిశీలించేందుకు పార్లమెంటు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కొత్త కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశం చేసిన సూచనను పరిశీలించడం జరుగుతుందని శ్రీమతి గాంధి ఆ సమావేశంలో చెప్పారు.

పార్లమెంటు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలనే మొన్నటి కొత్త కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో సూచన అభిప్రాయం వ్యక్తం అయింది.

మాజీ సంస్థానాధీశులతో ఎలాంటి చర్చలు జరుపరాదనీ, చర్చలు జరిపితే పార్టీ ప్రతిష్ఠ దెబ్బతింటుందనీ శ్రీ కృష్ణకాంత్, మరికొందరు ఇరువురు అభిప్రాయ పడ్డారు.

పైలట్ల సంఘం కొత్త చీలిక

బొంబాయి, డిసెంబరు 20: ఇండియన్ ఎయిర్ లైన్స్‌కు చెందిన పైలట్ల సంఘంలో చీలికలు వచ్చినట్లు కనిపిస్తోంది.

ఈ పైలట్ల సంఘం కార్యదర్శి నిన్న ఆదేశాన్ని భారతు చేయకుండా ఢిల్లీలోని ఇద్దరు పైలట్లు గత శనివారం నాడు ఢిల్లీ నుంచి బొంబాయికి, తిరిగి బొంబాయినుంచి ఢిల్లీకి కారవెల్లే విమానాలను నడపడం దృష్ట్యా యీ చీలిక ఏర్పడినట్లు స్పష్టం అవుతోంది.

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి అప్పీలుపై ఆ సమస్యను సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్. కాలక్టి, కార్యదర్శి, శ్రీ ఎం. సి. ముఖర్జీ నేటి ఉదయం బొంబాయి నుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

పైలట్లు నేడు పనులలోనికి రావడంపై వైకౌంట్‌డకోటా సర్వీసులను పూర్తిగాను, రెండు కారవెల్లే సర్వీసులను ఇండియన్ ఎయిర్‌లైన్స్‌రద్దు చేసింది.

బహుజన హితం కోరి యువజనులు పనిచేయాలి

ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి హితవు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 20: దేశంలో నేడు సగం మందికి పైగా 25 సంవత్సరాలలోపు వారే; యువజనులే. యువజనులు బహుజనసుఖాయ, బహుజన హితాయ అనే ఆదర్శాన్ని పెట్టుకుని అధిక సంఖ్యాకుల సుఖం కోసం హితం కోసం పాటుపడాలి. నేటి యువతకు హక్కులు మాత్రమే తెలుసును. బాధ్యతలు తెలియటంలేదు. ఇది ప్రమాదకరమైన విషయం. ఎందుకంటే నేటి యువకులే రేపటి దేశ నిర్మాతలు అని ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి నిన్న యువతనుద్దేశించి హితవు చెప్పారు.

హైదరాబాదు ఆకాశవాణిలో యువజనుల ప్రత్యేక కార్యక్రమాల ప్రారంభం చేస్తున్న సందర్భంగా ఆకాశవాణిలో నిన్న సాయంకాలం ప్రసంగం చేస్తూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి యువజనులు హృదయం చెప్పినట్లుగాక మెదడుతో ఆలోచించి తదనుగుణంగా చేసినట్లయితే వర్షకు పూను కొనేముందు చక్కగా ఆలోచించి పూను కున్నట్లయితే అది తమకు సమాజానికికూడా మేలు ఒనగూర్చుతుంది అని యువతనుద్దేశించారు.

కేవలం ఉద్రేకంతో ముందుకు పోయినట్లయితే అది ఎగిసిన అగ్ని పర్వతమంత ప్రమాదకర పరిణామాలకు దారి తీస్తుంది. అంచేత వారి ఆవేశాన్ని, ఆశయాలను వారి స్వప్నాలను సరియైన పంథాలోకి పెట్టడమే ప్రధాన కర్తవ్యం అని శ్రీబ్రహ్మానందరెడ్డి అన్నారు.

యువతను భవిష్యత్ బాధ్యతలను చేపట్టే విధంగా తీర్చి దిద్దాలి కాని ఒక్కొక్కరిని ఆ విధంగా తీర్చి దిద్దే ప్రయత్నం అసాధ్యం కనుక అకాశవాణి యువజనుల వాణిని రేడియోలో వినిపించ జేయటానికి పూనుకున్నది. ఈ కార్యక్రమాలు యువతి, యువతకోసం చేస్తున్న కార్యక్రమాలు.

ఈ యువ భారతి కార్యక్రమాలు నేటి నుంచి [illegible] ఎక్కువ పేపు [illegible] హైదరాబాద్ బి. కేంద్రం ప్రసారం చేస్తుంది. పురుషులు 7.15 నుంచి 9 గంటల దాకా, సాయంకాలం 5.30 నుంచి 8.15 దాకా యీ కార్యక్రమాలు ప్రసారమవుతాయి. అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

అన్ని గ్రామాలకు పోస్టు ఆఫీసులు

న్యూఢిల్లీ, డిసెంబరు 20: ఇప్పుడున్న పోస్టాఫీసులకు మైలుకు పైగా దూరంలోగల గ్రామాలన్నిటికీ (పంచాయతీలు ఉన్నవి) నాలుగవ పంచవర్ష ప్రణాళిక కాలంలో పోస్టాఫీసులు ఏర్పాటు చేసే విషయం తంతితపాలా శాఖ పరిశీలనలో ఉన్నది.

అయితే అనుమతించబడిన దానికంటే హెచ్చుగా నష్టం వచ్చే సందర్భాలలో ఆతేడాను చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు సుముఖంగా ఉండాలి.

కేంద్ర ప్రభుత్వ రేడియో, కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా నిన్న ఇక్కడ తంతి తపాలా శాఖ కేంద్ర సలహా మండలి ఎనిమిదవ సమావేశంలో ప్రసంగిస్తూ ఈ విషయాలు తెలియ జేశారు.

విశ్వనాథకు, ఎం.ఎస్. సుబ్బలక్ష్మికి గౌరవ డాక్టరేటు

తిరుపతి, డిసెంబరు 20: 1971 ఫిబ్రవరి మాసంలో జరుగనున్న శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం సందర్భంగా శ్రీమతి ఎం. ఎస్. సుబ్బలక్ష్మికి, శ్రీవిశ్వనాథ సత్యనారాయణకు, శ్రీ టి. ఆర్. శేషాచలం (ఢిల్లీ విశ్వవిద్యాలయం), అప్పిదురై (మద్రాసు) గారలకు గౌరవ డాక్టరేట్ డిగ్రీలు ఇవ్వాలని విశ్వవిద్యాలయం సిండికేట్ తీర్మానించుకున్నది.

(స్వ.వి.)

తుపాను బాధితులకు సహాయ చర్యలు

శాసనసభలో ఉప ముఖ్యమంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 20: హైదరాబాద్ నగరంలో వరదబాధితుల సహాయార్థం రాష్ట్రప్రభుత్వం యింతవరకు 25 లక్షల రూపాయలు మంజూరు చేసిందని, రోడ్ల మరమ్మత్తు, శిథిలా తొలగింపు, ప్రజారోగ్య చర్యల నిమిత్తం హైదరాబాద్ నగరపాలక సంస్థానికి 25 లక్షల రూపాయలు బుధవారమే యిచ్చిందని, ఉప ముఖ్యమంత్రి శ్రీ జె. వి. నరసింగరావు మన్న శాసనసభలో హైదరాబాద్, ఖమ్మం, నిజామాబాద్ జిల్లాలలో వరద బీభత్సంపై గంట సేపు జరిగిన చర్చకు జవాబిస్తూ తెలియజేశారు.

మొత్తం నష్టం ఏడు కోట్ల రూపాయలుపైగా ఉంటుందని అంచనా వేయబడిందనీ, 5 కోట్ల రూపాయలు సహాయం చేయవలసిందిగా కేంద్రాన్ని రాష్ట్రప్రభుత్వం కోరిందని, ఆయన అన్నారు. నగరంలో వరద బాధిత ప్రాంతాలను కేంద్ర బృందం సందర్శించిందని, ఆయన అన్నారు.

నిజామాబాద్ జిల్లాలో మొత్తం నష్టం పదికోట్ల రూపాయల మేరకు ఉంటుందని అంచనా వేయబడిందని, సహాయ చర్యలకుగాను ప్రభుత్వం 2.50 కోట్ల రూపాయల మంజూరు చేసిందని, ఉప ముఖ్యమంత్రి చెప్పారు. 2.04 కోట్ల రూపాయలు సహాయం చేయవలసినదిగా కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరిందన్నారు.

1969 మే, నవంబర్ మాసాలలో ఆంధ్ర ప్రాంతం తీవ్ర వరదల బీభత్సానికి గురి అయినప్పుడు ఆ ప్రాంతానికి ఇంకా ఎక్కువ సహాయం చేయబడిందన్న ఆరోపణను ఖండిస్తూ, మే నెలలో వచ్చిన తుపాను మొత్తం నష్టంలో 8 శాతం, నవంబరు తుపాను మొత్తం నష్టంలో 2 శాతం హైదరాబాద్ వరద బీభత్సం మొత్తం నష్టంలో 50 శాతం, నిజామాబాద్ జిల్లా విషయంలో 29 శాతం ప్రభుత్వం సహాయంగా యిచ్చిందని ఆయన చెప్పారు.

ఆంతకుముందు శ్రీబద్రీవిశాల్ పిట్టీ చర్చను ప్రారంభిస్తూ, సహాయం చురుకుగా జరుగలేదని ఆరోపించారు.

శ్రీ నారాయణ కృష్ణ (తెలంగాణా ఐక్యసంఘటన) మాట్లాడుతూ, సహాయం ఇవ్వడం విషయంలో నగరంలోని కొన్ని ప్రాంతాలపట్ల పక్షపాతం చూపబడిందన్నారు.

శ్రీయుతులు ఎం. ఎం. హషీమ్, సి. రాజేశ్వరరావు, రజబ్‌ఆలీ కూడా మాట్లాడారు.

కె. సి. కాలువకింద దాళ్వా సాగు

42 వేల ఎకరాలకు అనుమతి

కర్నూలు, డిసెంబరు 20: కర్నూలు కడప కాలువ కింద దాళ్వా సాగు 42 వేల ఎకరాలలో అనుమతిస్తారని కర్నూలు జిల్లా కలెక్టరు శ్రీ కె. జయరామారెడ్డి పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ చెప్పారు. నందికొట్కూరు తాలూకాలో శ్రీ శైలం ప్రాజెక్టు ముంపునకు గురయే ప్రాంతంలోని నదివేల ఎకరాలు పై దాళ్వా సాగులో చేరిఉంటుంది. కడపలో 15 వేల ఎకరాలలో దాళ్వా సాగుకు అనుమతి ఇస్తారు. (స్వ.వి.)

శ్రీ పద్మాలయ్ సాహిత్య పదావళి (రిజిస్టర్డు)

పదావళి నెం 1 ముగింపు తేది 31-12-70 వరకు పొడిగింపు

కి సాల్యూషన్ 5—1—71 వ తేదీన ఆంధ్రపత్రిక, జ్యోతి పత్రికలో.

ఎక్కువ ఎంట్రీలు పంపిన వారికి కన్సోలేషన్ బహుమతులు.

మొదటి బహుమతి రు. 200 మూడో బహుమతి రు. 100

రెండో బహుమతి రు. 150 నాలుగో బహుమతి రు. 75

వివరములకు 25—11—70 వ తేది ప్రభ చిట్టీ గాని, 1—1—71 వ తేదీ పత్రిక చిట్టీగాని చూడండి. లేదా దిగువ అడ్రసుకు వ్రాసి ఎంట్రీ పారములు వివరములు పొందండి.

శ్రీ పద్మాలయ్ సాహిత్య పదావళి (రిజిస్టర్డు)

నాతులూరు (P O) గుంటూరు జిల్లా

కేరళ శాండల్ వుడ్ సోపు మిమ్ములను, చూపరులకు యుక్త వయస్కులుగా నుంచుటయే గాక, అందముగ కనుపింపజేయును. దీనియందలి పరిశుద్ధమైన సుగంధపు సూనె మీ శరీరపు వన్నెను, సూర్యరశ్మి తీక్షణత నుండి, వాతావరణము నుండి కాపాడును. దీనియందలి సుగంధపు వాసన గంటల తరబడి మిమ్ము పరవసింప జేయును.

ఈ సౌందర్యపు సోపును తయారుచేయువారు

కేరళ సోప్స్ & ఆయిల్స్ లిమిటెడ్

బాలిరడ్-5 (కేరళ ప్రభుత్వసంస్థ)

SISTA'S-KSO-1-TE

ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు

M S బట్టి అండ్ కో, 6-1-261, కింగ్‌కోటి రోడ్, అబిడ్స్, హైదరాబాద్

M S శ్రీపద సరసింహం బ్రదర్స్, పి. బి. నం. 10, జ్యువెల్ వీధి, కాకినాడ

ఆంధ్రప్రదేశ్‌లో గల మా బ్రాంచీలు:

బ్యాంకు వీధి, సుల్తాన్ బజార్, హైదరాబాద్ * సంపిటాబ్ [illegible] విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, మహాత్మాగాంధీరోడ్, వికింగ్రాబాద్

మెట్ట తాలూకాలలో అనావృష్టి పరిస్థితి

నెల్లూరు జిల్లా విపత్తు సమయ ముఖ్యమంత్రికి విజ్ఞప్తి: సహాయంకోసం అభ్యర్థన

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, డిసెంబరు 20 : నెల్లూరు జిల్లాలోని మెట్ట తాలూకాలలో చెరువులన్నీ వట్టుపోయాయని, ఆ ప్రాంతంలో గల దానిలో 50 శాతం విస్తీర్ణంలో మాత్రమే పైరులు వేశారని నాటిలో 75 శాతం తెగుళ్లవలన, ఎలుకల వల్ల దెబ్బతిన్నాయని నెల్లూరు జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎం. గోపాలకృష్ణారెడ్డి, శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి విజ్ఞప్తి చేశారు.

నెల్లూరుజిల్లాలోని కనిగిరి, నర్వేపల్లి, రిజర్వాయర్ల కింద గల ప్రాంతాలలోను, కోవూరు డెల్టాలోను పైరులు సంతృప్తికరంగా లేవని పేర్కొన్నారు.

అయిదు సంవత్సరాల క్రితము ప్రారంభించిన మైనర్ ఇరిగేషన్ పనులు ఇంకా అసంపూర్తిగానే ఉన్నాయని పేర్కొన్నారు. అసంపూర్తిగా ఉన్న పథకాల పూర్తి కావించడానికి ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు కనీసం రెండు కోట్ల రూపాయలు అయినా కేటాయించాలని వారు కోరారు.

కృష్ణానికి గురయిన ప్రాంతంలో కుప్పలు, జులాల పనాళ్లు నిలువుదల చేయవలసినదిగా విజ్ఞప్తి చేశారు. కనిగిరి, నర్వేపల్లి రిజర్వాయర్లకు, కోవూరు డెల్టా ప్రాంతాలకు పైరుల రక్షణ కోసం కె.సి. కాలువ జలాలను విడుదల చేయాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలవారు తిండి కోసం వలస పోయే ప్రమాదం ఉందన్నారు. ప్రజలు కోరే విషయాలను పరిశీలించడానికి ఉన్నతాధికార సంఘాన్ని నియమించవలసినదిగా ముఖ్యమంత్రిని కోరారు. నెల్లూరు జిల్లాకు తీరని అన్యాయం జరిగిందన్నారు. రాజకీయమైన ఆందోళన జరుపుతున్నందున తాము నిర్లక్ష్యం గావించబడుతున్నామన్న సంశయం ప్రజలలో గలదని దానిని తొలగించవలసినదిగా కోరారు.

శ్రీయుతులు ఎం. గోపాలకృష్ణారెడ్డి జిల్లాపరిషత్ అధ్యక్షులు, బి. పాపిరెడ్డి, పి. వెంకటసుబ్బయ్య, పి. రామచంద్రారెడ్డి, వేమారెడ్డి వెంకురెడ్డి, వేమారెడ్డి రామచంద్రారెడ్డి, జి. సుబ్బారాయుడు, డి. నరసింహం (ఎం. ఎల్. సి. లు) జి. రామచంద్రారెడ్డి, పి.సి.ఎ.ఆర్.కె. యువేంద్ర, డి. రామగోపాలరెడ్డి ఎం. ఎల్. సి. లు ఆ ప్రతినిధివర్గంలో ఉన్నారు.

—:o:—

ఆంధ్ర మహిళా రాజ్యము గ్రంథంపై జెనీవా మహిళ ఆక్షేపణ

రాజమండ్రి, డిసెంబరు 20: ఆంధ్రప్రదేశ్ క్రైస్తవమహిళలవారు, ఆంధ్ర విశ్వవిద్యాలయమువారు ప్రాచ్యగ్రంథముగా నిర్ణయించిన "ఆంధ్రమహా సామ్రాజ్యము అనే పుస్తకములో మహావీర క్రైస్తవులగురించిన అనేకం దేశంలో ఉండడం విచారకరం అని అన్నారు. ప్రతి శీతాకాలం గ్రామానికి కాలవగట్లనూడ వివరిస్తూ— వ్యవసాయంచేస్తున్న

[illegible] 4 [illegible]

రేడియో వ్యవసాయ గోష్ఠి కార్యక్రమాలు

కృష్ణా వెన్న పంచాయతీకి ప్రథమ బహుమతి

మూలపాడు, డిసెంబరు 20 : కృష్ణా జిల్లాలో 1970 సంవత్సరంలో జరిగిన ఉత్తమ వ్యవసాయ రేడియో గోష్ఠి కార్యక్రమాలలో బ్రహ్మయిల్లి సమితికి చెందిన కృత్తివెన్ను గ్రామ పంచాయతికి ఉత్తమ గోష్ఠి కేంద్రంగా ప్రథమ బహుమతి లభించింది. మొవ్వ సమితికి చెందిన మంత్రిపాలెంకు ద్వితీయ బహుమతి, బందరు సమితికి చెందిన గండ్రంకు తృతీయ బహుమతి లభించాయి.

మైలవరం సమితికి చెందిన మూలపాడు, మొవ్వ సమితికి చెందిన వక్కలిగడ్డ, ల్కకల్లు సమితికి చెందిన సేర్ మహమ్మద్‌పేట గ్రామపంచాయితీలకు ప్రత్యేక బహుమతులు లభించాయి.

పైనారు గ్రామపంచాయితీల గోష్ఠి కార్యక్రమాల కార్యకర్తలకు తోడు మరో ఆరు గ్రామీణ రేడియో గోష్ఠుల కార్యకర్తలకుకూడా ప్రత్యేకబహుమతులు లభించాయి.

ఈనెల 16 తేదీసాయంత్రం ఇక్కడజరిగిన హైస్కూలులోకృష్ణాజిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన గ్రామస్థుల బహిరంగసభలో జిల్లా కలెక్టరు శ్రీ జి. ఎస్. శాస్త్రి బహుమతి ప్రదానం చేశారు. ఈ సభలో మైలవరం పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ కె. భాస్కరరావు పాల్గొని యీ వ్యవసాయగోష్ఠి కార్యక్రమాలకు రేడియో అధికారులు రోజుకు 1 గంట అయినా కేటాయించాలని ప్రతి గ్రామంలోను యీ గోష్ఠి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.

జిల్లా పౌర సంబంధ శాఖాధికారి శ్రీ రామలింగారెడ్డి స్వాగతం చెబుతూ 1959 నుండి రేడియో అధికారులు వ్యవసాయదారులకు గోష్ఠి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని యిప్పటికి కృష్ణాజిల్లాలో 54 గోష్ఠి కేంద్రాలు పనిచేస్తున్నాయని తెలియజేశారు. జిల్లా కలెక్టరు యీ కార్యక్రమాల ప్రోత్సాహానికి బహుమతులకుగాను అందనంగా వెయ్యి రూపాయలు మంజూరు చేశారని జిల్లా పౌర సంబంధాల అధికారి యీ గోష్ఠి కార్యక్రమాలు వినటానికి వీలుగా ఒక ట్రాన్సిస్టరును బహూకరించటం జరిగింది.

జిల్లా పరిషత్ అధ్యక్షులు

జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు ప్రసంగిస్తూ స్వాతంత్ర్యం వచ్చి యింతకాలం అయినా ఇంకా పల్లెటూరి రేడియో సెట్లు లేని గ్రామపంచాయితీలు అనేకం దేశంలో ఉండడం విచారకరం అని అన్నారు. ప్రతి శీతాకాలం గ్రామానికి కాలవగట్లనూడ వివరిస్తూ— వ్యవసాయంచేస్తున్న

పాథమిక హక్కుల సంరక్షణ మహాసభ

జనవరిలో జరపటానికి విజయవాడలో ఆహ్వాన సంఘం ఏర్పాటు

విజయవాడ, డిసెంబరు 20 : ప్రజల ప్రాథమిక హక్కుల రక్షణకోసం జనవరిలో ఇక్కడ జరిగే రాష్ట్ర మహాసభ నిర్వహణకు ఇక్కడలక ఆహ్వానసంఘం ఏర్పాటుచేయబడింది.

ఈనెల 5 వ తేదీన జరిగిన సమావేశంలో సంస్థా కాంగ్రెసు, స్వతంత్ర, జనసంఘ పార్టీల ప్రతినిధులు పాల్గొని ఆహ్వాన సంఘంఏర్పాటు చేయటానికి శ్రీయుతులు జి. నాగేశ్వరరావు, డాక్టరు టి. వి. ఎస్. చలపతిరావు, ఎస్. భరత శాస్త్రి, జి. ఆర్. కె. ఆర్య కన్వీనర్లుగా ఎన్నుకోబడ్డారు.

క్రిందటి వారం ఏర్పాటు చేయబడ్డ ఆహ్వాన సంఘానికి శ్రీయుతులు నార్ల వెంకటేశ్వరరావు (అధ్యక్షులు), డాక్టరు టి.వి.ఎస్. చలపతిరావు, హెచ్. ఆర్. కాయోజీరావు, ఉప్పులపాటి సత్యనారాయణరాజు (ఉపాధ్యక్షులు), జి. నాగేశ్వరరావు (కార్యదర్శి, కోశాధికారి), బాయన అప్పారావు, జి.ఆర్.కె. ఆర్య (సంయుక్త కార్యదర్శులు)గా ఎన్నుకోబడ్డారు.

శ్రీయుతులు బోసు వెంకటేశ్వరరావు, శొమ్ము భరతశాస్త్రి, సుంకర సత్యనారాయణ, బి.వెంకటేశ్వరరెడ్డి, టి. లక్ష్మీనారాయణ, వల్లూరి కేశవరావు మొదలైన 20 మంది సభ్యులనూ ఆహ్వాన సంఘ సభ్యులుగా ఎన్నుకున్నారు. మరి కొందరిని ఎన్నుకోటానికి సంఘానికి అధికారమిస్తూ తీర్మానించారు.

ఈనెల 21 వ తేదీ తిరిగి సమావేశం జరపటానికి, శ్రీయుతులు కోకా సుబ్బారావు, మొరార్జీ దేశాయ్, ఎ. బి. వాజపాయ్, ఎస్.జి. రంగాగార్లను ఆహ్వానించటానికి తీర్మానించారు.

పేదల పరిస్థితి మెరుగుదలకు పాలశీతల కేంద్రాల ఏర్పాటు

కర్నూలు సభలో మంత్రి శ్రీ కాకాని వివరణ

(ఆంధ్రపత్రిక విలేఖరి)

కర్నూలు, డిసెంబరు 20: "రాయలసీమప్రాంతంలోని వ్యవసాయ కూలీలకు ఆర్థిక పరిస్థితులను మెరుగు పరచడానికి కర్నూలు, తిరుపతి, అనంతపురం, మైదుకూరు గ్రామాలలో పాల శీతలీకరణ కేంద్రాలు నెలకొల్పబడినవని పేదల జీవనోపాధి కోసం బ్యాంకుల ద్వారా పశువులను కొనేందుకు బ్యాంకులు ప్రభుత్వం సహాయం చేయగలదు అని రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ కాకానివెంకటరత్నం ఇటీవల చెప్పారు.

కర్నూలు పట్టణంలో రాష్ట్ర పశుగణాభివృద్ధి అధ్యయన పీఠ కేంద్రాన్ని స్థానిక కూరగాయల పరిశోధన కేంద్రానికి మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం శంకుస్థాపన చేశారు. శ్రీ పల్లె కేశవరావు అధ్యక్షతన బహిరంగ సభ జరిగినది.

స్థానిక సహకార పాల సరఫరా కేంద్ర అధ్యక్షుడు శ్రీ జాబిలిపతిరావునాయుడు స్వాగతం చెప్పారు. రాష్ట్ర పాల సరఫరా ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు శ్రీ కె. రామకృష్ణరావు మాట్లాడుతూ కర్నూలు పట్టణంలోని పాడికేంద్రానికి దాదాపు రు. 27. 5 లక్షలు కేటాయించబడినది. అందులో యంత్రాంగం కోసం రు 17.1 లక్షలు మిగతా రు. 9.75 లక్షలు భవన నిర్మాణంకోసం కేటాయించబడినది. అన్నారు. కేంద్రము ప్రథమ దశలో 1970—71 సంవత్సరానికి రు. 5 లక్షలు కేటాయించబడినది. అందులో రు. 2.5 లక్షలతో భవన నిర్మాణం జరుగుతుందని, ప్రస్తుతం 10 వేల లీటరు పాల మాత్రమే సీసాలలో సరఫరా చేయబడుతుందనిన్నారు. మంత్రి శ్రీవెంకటరత్నం ప్రసంగిస్తూ యింకా యిలా అన్నారు:

ఇంటిగ్రేటెడ్ డెయిరీ పథకం అమలు పరచిన తర్వాత హైదరాబాదు పాల విషయంలో స్వయంపోషకంగా వున్నది. విజయవాడ యింకా యితర ప్రాంతాల నుండి పాల సరఫరా చేయవలసిన అవసరం లేనున్నది. కర్నూలు కేంద్రానికి పట్టణానికి 30మైళ్ల లోపు గల గ్రామాలనుండి పాలు సేకరించగలరు. వ్యవసాయ కూలీలు తమ ఆర్థికపరిస్థితిని మెరుగు పరుచుకోవడానికి ఈ కేంద్రాలు సహకరించగలవు. రాష్ట్రప్రభుత్వం దాదాపు 23 లక్షల ఎకరాల భూమిని భూమి లేని నిరు పేదలకు పంచినది. అలాగే రు. 68 లక్షలతో పశువైద్య చికిత్సా శాలల భవన నిర్మాణానికి ఖర్చు చేసింది. అని అన్నారు.

"రాష్ట్ర వ్యయకత్వంను గురించి, బియ్యం కొనుగోలు గురించి యింకాతదితర సమస్యలపై కోస్తా జిల్లాలో పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారు కొందరు. మరి ఆ మాట్లాడేవారు ప్రభుత్వంలో వున్నప్పుడు రాష్ట్రానికి ఏమి చేశారు? పేదలకు భూములు పంచినారా? రైతులకు ఏ విధంగా సహాయపడినారో? అర్థం కావడం లేదు అని నిరుత్సాహించారు.

తరువాత శాసన మండలి సభ్యుడు శ్రీ సుద్దూరు సుబ్బారెడ్డి మాట్లాడుతూ శ్రీశైల జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టు నిర్మాణం త్వరలో పూర్తి చేయాలని కోరారు.

కర్నూలు పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. రఘురామిరెడ్డి ఉపన్యసిస్తూ సుధ్యతిరగతి రైతులకు పశువులను కొనుటకుగాను ఋణాలు మంజూరు చేయాలని కోరారు.

జిల్లా కలెక్టరు శ్రీ కె. జయభారత రెడ్డి మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణం త్వరలో పూర్తి కావాలని రాయలసీమ అభివృద్ధి మండలి ద్వారా పశుగణాభివృద్ధికి కొంత ధనాన్ని కేటాయించటం జరిగినదని యునిసెఫ్ కేర్ సంస్థల సహాయం అవసరమని తెల్పారు.

తర్వాత శ్రీ కె. సూర్యప్రకాశరావు సందర్శన సమర్పణ చేశారు.

—:o:—

కడప జిలాలో భారీ ఎత్తున ఆయుధాల స్వాధీనం

పోలీసుల చర్య

కడప, డిసెంబరు 20 : సుమారు ఆరు నెలల క్రిందట కడపజిల్లా పోలీసు సూపరింటెండెంట్ మేజర్ ఎస్.కె. విశ్వనాథ్ ఇచ్చిన ఆదేశాలను పురస్కరించుకుని, జిల్లాలోని అన్ని వర్గాల పోలీసు అధికారులు లైసెన్సు లేని వంద మారణాయుధాలను, భారీ పరిమాణంలో మందుగుండు సామగ్రిని, వర్గ కలహాలతో నిండివున్న వివిధ గ్రామాలనుంచి స్వాధీనపరచుకున్నారు.

గడచిన మూడు రోజులలో పోలీసులు దువ్వూరులోని సంజీవరెడ్డిపల్లెలోను, తిప్పరెడ్డిపల్లె, సున్నపురాళ్లపల్లెలలోనూ, నాటుబాంబులను, ప్రొద్దుటూరులోని పెద్దచెనువులలో నారింజ పరిమాణంగల రెండు బాంబులను స్వాధీనపరచుకున్నారు.

పోలీసులు ఇంత భారీయెత్తున మందుగుండుసామగ్రిని,ఆయుధాలను స్వాధీనపర్చుకొనడం అపూర్వమని స్థానికులు భావిస్తున్నారు. స్థానిక శిక్షణ పొందిన పోలీసు సూపరింటెండెంటు శ్రీ విశ్వనాథ్‌ను ప్రశంసిస్తున్నారు.

మున్సిపాలిటీలలో స్క్రీనింగ్ కమిటీలు

ఆహార కల్తీనిరోధానికి రిటైలర్లూ పరకుల సూచన

విజయవాడ, డిసెంబర్ 20 : మునిసిపాలిటీలన్నిటిలోను ఆహార కల్తీలు నిరోధించడానికి ఆహార కల్తీ నిరోధక స్క్రీనింగు కమిటీలు ఏర్పాటుచేయవలసినదిగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయవలసినదిగా రాష్ట్ర కిరాణా వర్తకుల సంఘ ప్రతినిధులు రాయబారంగా వెళ్లి ముఖ్యమంత్రికి సమర్పించిన మెమోరాండంలో విజ్ఞప్తి చేశారు.

ఈ కమిటీలు ఎన్నికైనప్పుడు కల్తీ నిరోధక చర్యలు, శాంపిల్స్ తీసుకోవటం కేసులు పెట్టటం మొదలగు విషయాలపై తగిన విధానాలను రూపొందించడానికి కృషి చేస్తాయని వారు సూచించారు. ఈ కమిటీలో రిటైలు వర్తక సంఘాల ప్రతినిధికూడా ఉండాలని వారు కోరారు.

రిటైలు కిరాణా వర్తకులు సమర్పించిన మెమోరాండంలో ఆహారకల్తీ నిరోధక చట్టం అమలు చేయటంలో రాష్ట్రంలో అమాయకమైన రిటైలు వ్యాపారస్తులకు కలుగుతున్న కష్టాలు, అమ్మకంచన్ను పిరిం పుకు నిర్ణయింపబడిన టరన్‌ఓవర్ పరిమితి పెంచటం, గుమాస్తాలు లేని షాపులకు స్వేచ్ఛగా సెలవుదినం నిర్ణయించుకునే అవకాశం గురించి పేర్కొన్నారు.

ఆహారపదార్థాలలో కల్తీనిరోధించటానికి రిటైలు కిరాణా వర్తకులందరు హృదయపూర్వకంగా అంగీకరిస్తారని ఒక పదార్థంలో మరొక పదార్థాన్ని కలపటం ద్వారా జరిగే కల్తీని మాన్యుఫాక్చరర్లు, టోకు వర్తకులు, రిటైలు వర్తకులు అందరు చేయటానికి అవకాశముంది కాబట్టి ఆ విషయంలో తాము అభ్యంతరం చెప్పమన్నారు.

ఇక కందిపప్పుకు రంగువేయటం విషయంలో అది మానుషాక్కరర్లు మాత్రమే చేయగలరు గాని రిటైలు వ్యాపారస్తులు చేయలేరన్నారు. అలాగే కొన్ని ఆహార పదార్థాలలో నిర్ణయించిన ప్రమాణాల భూసారము, ప్రకృతి శీతోష్ణ పరిస్థితులపై ఆధారపడి ఉంటుందని అందుకు రిటైలు వర్తకులు కారణభూతులు కారని పేర్కొన్నారు.

ఇక అమ్మకంచన్ను విషయంలో ప్రస్తుతం టర్నోవరు 10 వేలు లోపు ఉన్నట్లయితే నిమహాయింపు ఉందని యీ పరిమితిని 1957 లో నిర్ణయించారని అప్పటినుండి అన్నిటి ధరలు పెరిగాయికాబట్టి ప్రస్తుతం పరిమితి 50 వేలకు పెంచటం అవసరమని పేర్కొన్నారు.

షాపుల చట్టం గురించివారికి ఒక రోజు సెలవుగా పరిగణించటానికి తాము వ్యతిరేకులం కామని అయితే గుమాస్తాలు గల షాపులకు ఆదివారం సెలవుదినంగా పరిగణించటం అవసరమేనని కాని గుమాస్తాలు లేని షాపు యజమానులు బ్యాంకు తదితర పనులు చూచుకొని ఇనికి వీలుగా మరో రోజు నిర్ణయించటంగాని లేక ఏ షాపుకు ఆ షాపు ఒక సెలవుదినాన్ని ఎన్నుకోటానికి స్వేచ్ఛనివ్వాలని వారు కోరారు.

—:o:—

అచ్చమ్మపేట పంచాయతీ ఎన్నికలు

సత్తెనపల్లి, డిసెంబరు 20: సత్తెనపల్లి తాలూకా అచ్చమ్మ పేట గ్రామ పంచాయితీకి ఈ దిగువ సభ్యులు ఎన్నికయినారు.

శ్రీ కొమెర అంకమ్మ, పులిపాటి వెంకటలక్ష్మీనరసింహారావు, ఉప్పాపు అయ్యపరాజు, ఏ. చిల్కమ్మ, చలువాది ఆంజనేయులు, పులిపాటి రామమోహనరావు, రామమ్మ, కొజ్జావెంకయ్య, నెల్లూరి వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, పెద్దింటి వెంకయ్య.

శ్రీ పులిపాటి వెంకటలక్ష్మీనరసింహారావును సర్పంచ్‌గా ఏకగ్రీవముగా ఎన్నుకొన్నారు. శ్రీ నెల్లూరి వెంకటేశ్వర్లును ఉపసర్పంచ్‌గా ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు.

దినఫలం

మాతవ వ్యవహారాలకు డిసెంబరు 21 సోమవారం తిథి మంచిదికాదు. నక్షత్రం మంచిది. 22 మంగళవారం సాయంత్రం 6-01 వరకు తిథిమంచిది కాదు. తరువాత నక్షత్రం మంచిది. ప్రయాణాలకు డిసెంబరు 21 సోమవారం తిథి మంచిదికాదు. మధ్యాహ్నం 12—19 వరకు నక్షత్రం సామాన్యం (శివయోగంమంచిది) తరువాత మంచిది. (వజ్రయోగం మంచిది కాదు) 22 మంగళవారం సాయంత్రం6-01 వరకు తిథిమంచిదికాదు. తరువాత మంచిది. మధ్యాహ్నం 3-07 వరకు నక్షత్రం మంచిది. (సౌమ్యయోగం మంచిది) తరువాత మంచిదికాదు (ధ్వాంక్షయోగం మంచిదికాదు) (వర్జ్యము, దుర్ముహూర్తము ను గమనించవలెను)

జన్మదిన ఫలం : డిసెంబరు 21 ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో మీ శ్రమకుతగిన ఫలితం లభిస్తుంది. కొంతమంది మిత్రులలో అకారణంగా బేదాభిప్రాయాలు రావచ్చును. ఆర్థిక వ్యవహారాలు ఇదివరకటికంటె బాగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు మొత్తం మీద లాభిస్తాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ సంతోషం లభిస్తుంది. విలాస యాత్రలు చేస్తారు. విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు.

21-12-70 సోమవారం

శక సం. 1892 మార్గశిర మాసం. 30

మేషం

వృత్తిలో శ్రమమీద అనుకూలత లభించగలదు. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు ఏర్పడతాయి ఉద్యోగంలో ఇతరుల నిమిత్తం శ్రమకుగురికాగలరు. భరణి నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృషభం

వ్యాపారంలో ఆదాయం బాగాఉంటుంది. సాహసముతో కూడిన వ్యవహారాలుఅనుకూలంగా ఉంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. రోహిణి నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

మిథునం

మీరు యెంతగానో ఆశించిన వ్యవహారాల్లో ఫలితం సామాన్యంగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాల్లోమొగమాటాలుతగవు.దైవకార్యాలు నెరవేరతాయి. పునర్వసు నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కర్కాటకం

అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు సులభంగా నెరవేరతాయి. రాజకీయ వ్యవహారాలు నెరవేరతాయి. రాజకీయ వ్యవహారాల పాల్గొనవలసిందిగా జిల్లా కలెక్టరు కోరుతున్నారు. కోళ్ల ప్రదర్శనలో కూడా బహుమతులు ఉంటాయి. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

—:o:—

శ్రీ సంజీవరెడ్డి నెల్లూరుజిల్లా పర్యటన

నెల్లూరు, డిసెంబరు 20: సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డి 1971 జనవరి రెండవ తేదీనుండి అయిదవ తేదీవరకు నెల్లూరు జిల్లాలో పర్యటిస్తారు. గూడూరు, రాపూరు, ఆత్మకూరు, కావలి, బహిరంగ సభలలో ప్రసంగిస్తారు. నెల్లూరు పట్టణంలో పేదవాడు సభలో ప్రసంగిస్తారు.

అనేక గ్రామాలను సందర్శించి కలువరు గ్రామములను కాంగ్రెసు కార్యకర్తలను కలుస్తారు.

మిలుములలో బియ్యం నిల్వ

కృష్ణాజిలా అధ్యక్షుడు విజ్ఞప్తి

గుడివాడ, డిసెంబరు 20 : బియ్యం మిల్లుల వారితో పెద్ద ఎత్తునబియ్యం నిలువలు ఉన్నాయని కృష్ణా జిల్లా బియ్యం మిల్లుల వారి సంఘం అధ్యక్షుడు శ్రీఆడుసుమిల్లి సుబ్బారావు పేర్కొన్నారు. లోగడ సివిల్‌సప్లయి సిబ్బంది మిల్లుల వారి నుండి బియ్యం సేకరించడం జరిగేది. ప్రస్తుతం రైతులనుండి నేరాసరి ధాన్యాన్ని సేకరణ చేస్తున్నారు. అందువల్ల బియ్యం మిల్లుల వారి వద్ద గల ధాన్యం సేకరణకు ఎగుమతి పర్మిట్లు యివ్వడానికి అదనపు సిబ్బందిని కేటాయించాలని సరకుల ఎగుమతికి వాగ్దానములు కలిగియుంటాయని ఆయన కోరుతున్నారు. (స్వ. వి.)

—:o:—

కాకినాడలో పశు ప్రదర్శన

జనవరి 6న ప్రారంభం

కాకినాడ, డిసెంబరు 19: స్థానిక పశువుల కోళ్ల ప్రదర్శన కాకినాడలో భారీ ఎత్తున 19/1 జనవరి ఆరవ తేదీనుండి 10 వ తేదీవరకు జరుగుతుంది. వైద్య కళాశాలకు ఎదురుగా గల స్టేడియంలో ఈ ప్రదర్శన ఏర్పాటు చేస్తారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలసి దీనిని ఏర్పాటు చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మైసూరు, కేరళ, ఒరిస్సా, మధ్యప్రదేశ్ పశుపోషకులు ఈ ప్రదర్శనలో పాల్గొంటున్నారు.

500 పశువులు 500ల కోళ్లు ఈ ప్రదర్శనలో ఉండగలవని భావిస్తున్నారు.

అభివృద్ధి కాముకులయిన రైతులందరు ప్రదర్శనకు తమ పశువులను, తీసుకువచ్చి పాల్గొనవలసిందిగా జిల్లా కలెక్టరు కోరుతున్నారు. కోళ్ల ప్రదర్శనలో కూడా బహుమతులు ఉంటాయి. సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

—:o:—

ఉప్పాడలో జాలరుల కాలనీ

రెవిన్యూబోర్డు సభ్యుని శంకుస్థాపన

కాకినాడ, డిసెంబరు 20 : పిఠాపురం నియోజకవర్గం పంచాయితీ సమితిలోని ఉప్పాడ గ్రామంలో సుబ్బమ్మ పేటవద్ద జాలరుల కాలనీకి రెవిన్యూ బోర్డు సభ్యుడు శ్రీ భగవాన్ దాసు శంకుస్థాపన చేశారు. తుఫాన్ బాధితుల సహాయార్థం కాలనీగా 170 జాలరుల కుటుంబాలకు కాకినాడ లైన్స్ క్లబ్‌వారు 170 ఇళ్లు కట్టిస్తున్నారు.

తుఫాన్ బాధితుల సహాయార్థం తూర్పు గోదావరి జిల్లాలో అనేక కాలనీలు నిర్మిస్తున్న జిల్లాలో అనేక కాలనీలు నిర్మిస్తున్న జిల్లా కలెక్టరు శ్రీ ఎల్. మాలకొండయ్యకృషిని కొనియాడుతున్నారు.

జిల్లా కలెక్టరు శ్రీ మాలకొండయ్య సభకు అధ్యక్షత వహించారు. కాకినాడ లైన్స్ క్లబ్ అధ్యక్షులు డా. డి. వి. రామారావు అతిథులకు స్వాగతం చెప్పారు. ప్రధాన అతిథిని శ్రీ పైడి వెంకటనారాయణ పరిచయం గావించారు. జాలరులకు సేవ చేస్తున్నందుకు లైన్స్ క్లబ్ వారిని కలెక్టరును శ్రీ చెరుకువాడ వెంకటరత్నం ఎం. ఎల్. ఎ. ప్రస్తుతించారు.

జిల్లా పరిషత్ సిబ్బంది తరఫున విస్తరణాధికారి పాలువు పెట్టుబడికి రెండు లక్షల రూపాయల చెక్కును పరిషత్ కార్యదర్శి శ్రీ కలా వెంకట్రావు శ్రీ భగవాన్‌దాసుకు అందజేశారు.

పిఠాపురం సమితి అధ్యక్షుడు శ్రీ అనిశెట్టి సత్యనారాయణమూర్తి వందన సమర్పణ చేశారు.

—:o:—

శ్రీ చవలపాడు కుటుంబరావుగారి మృతి

తెనాలి, డిసెంబరు 20: తెనాలిలోనూ కాకా పెద పూడి నాప్పుల్లు శ్రీ చవలపాడు కుటుంబరావుయిడుగారు 9 వ తేదీ మృతిచెందారు. జానపద డా. చదలవాడ కృష్ణమూర్తి (నెల్లూరు) గారి అనువాదంలో సంతాపం వ్యక్తంచేశారు. వారు పెద పూడిలో 1950 లో పాడి, కాపుల పాటశాలను స్థాపించారు. రైతు ప్రముఖులు 15,000 ఖరీదు చేసే భూదానాన్ని ఉచితముగా పాఠశాలకు ప్రసాదించిన దాతలు. వారి వయస్సు 70 సంవత్సరాలు: వారి మృతికి సంతాప సూచకంగా పాఠశాలలు మూసివేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతాపం [illegible] చేశారు. (స్వ.వి.)

ఈ రైతులు ప్రతివారూ పండియున్నదేది ?

వర్డింగ్టన్-సింప్సన్ పంపుసెట్టు ద్వారా సుభిక్షత.

నేడు దేశమంతటా రైతులు ఒక నూతన సుభిక్షతను పొందుతున్నారు. ఈ సుభిక్షతకు దోహదంచేస్తున్నవి నమ్మకమైన వర్డింగ్టన్ - సింప్సన్ పంపులు. ఇవి బెస్ట్ అండ్ కంపెనీ వారిచే తయారు చేయబడినవి.

బెస్ట్ అండ్ కంపెనీ వారు రైతులకు నిజంగా వర ప్రసాదమైన 'మానోబ్లాక్' పంపు సెట్లతోసహా ప్రతి అవసరానికి అనువైన పంపుల శ్రేణిని అంద జేస్తున్నారు. వర్డింగ్టన్ - సింప్సన్ పంపులు అడుగడుగునా తనిఖీతో అతినాణ్యంగా తయారు చేయబడుతున్నవి. ప్రశస్తమైన మా విక్రయానంతర సర్వీసు దేశమంతటా ఉన్నది. వీటన్నిటికితోడు మా నిపుణుల సలహా మీకు కొనటానికి ముందుగనే కూడ లభిస్తున్నది!

Focus.BC,191 Tel



BEACON

బెస్ట్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్

(స్థాపితం:1879)

13/15, నార్త్ బీచ్ రోడ్, మద్రాస్-1

(బ్రాంచీలు: 183/184, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్-3

27-23-24, గోపాలరెడ్డి రోడ్

గవర్నరు పేట, విజయవాడ-2

స్ట్రైగ్ రోడ్డు, పోర్టు బ్లెయిర్, విశాఖపట్నం.)

(2వ కాలం తరువాయి)

కుటుంబాలకుకూడా ఉపయోగంగా రేడియో సెట్లు ఏర్పాట్లు చేయాలని కోరారు.

జిల్లా కలెక్టరు

జిల్లా కలెక్టరు శ్రీ సి. ఎస్. శాస్త్రి ప్రసంగిస్తూ భవుతిక విజ్ఞానం తెస్తున్న మార్పులకు అనుగుణంగా సమాజం అన్ని రంగాలలోనూ మారుతూ ఉండాలని మార్పు ద్వారా సమాజం అభివృద్ధి సాధించి రైతులకు లాభదాయకమైన ప్రయోజనాన్ని సమకూర్చగలదన్నారు.

యువ కర్షకులు యీ మార్పు వల్ల కలిగే ప్రయోజనాలను గుర్తించి తమలో తాము చర్చించి సగటా రైతులకు వచ్చజెప్పి విజ్ఞాన శాస్త్ర పరిశోధన ఫలితాలను అమలు చేసి ప్రయోజనం పొందాలని ఉద్బోధించారు.

రేడియోలో వ్యవసాయగోష్ఠి నిర్వహణాధికారి శ్రీ కె.వి. సుబ్బారావు, వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ సుబ్బరాజు గ్రామ ప్రముఖులు శ్రీయుతులు వి. ఈశ్వరరావు, ఎస్. సత్యనారాయణ, చింతా సాంబశివరావు, మల్లిఖార్జునరావు, హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ వై. అప్పారావు యీ గోష్ఠుల ప్రయోజనాన్ని వివరించారు. గ్రామ సర్పంచి శ్రీ నిమ్మగడ్డి గోపాలరావు వందనసమర్పణ చేశారు.

అంతకుముందు జిల్లా కలెక్టరు పిల్లలకు నీళ్ల కొళాయిలను ప్రారంభం చేశారు.

అనంతపురంజిల్లా పంటల పరిస్థితి

జిల్లాపరిషత్ అధ్యక్షుడు తిమ్మారెడ్డి వివరణ

(స్వకీయ విలేఖరి)

అనంతపురం, డిసెంబరు 20 : అనంతపురం జిల్లాలో హిందూపురం, మడకశిర కళ్యాణదుర్గం, పెనుకొండలలో యిప్పటికి కూడా పైర్ల దుస్థితి అధ్వాన్నంగా ఉన్నదని జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ వై.సి. తిమ్మారెడ్డి చెప్పారు.

పత్రికా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఇంకా ఇలా చెప్పారు : ఈ నెల మూడవ వారంలోనో, నాల్గవ వారంలోనో రెవిన్యూమంత్రి శ్రీ పి. తిమ

వెనుకబడిన వర్గాల విద్యార్థుల ఉపకార వేతనాల సమస్య

ప్రస్తుతం పెంపుదల సాధ్యంకాదని శాసనసభలో మంత్రి పెరుమాళ్లు ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 20: సాంఘికంగా, విద్యా విషయంగా వెనుకబడినవర్గాల విద్యార్థులకు ఉపకార వేతనాల నిమిత్తం బోర్డింగుకు 23 లక్షల రూపాయలు అయినట్లు చాలదని, అయితే ఈ ఏడాదిలో నిధుల పెంపుదల సాధ్యంకాదు, సాంఘికసంక్షేమశాఖ మంత్రి శ్రీ వి. పెరుమాళ్లు మొన్న రాష్ట్ర శాసన సభలో జరిగిన రెండు గంటల చర్చకు సమాధాన మిస్తూ తెలిపారు.

సభ్యులు కోరిన విధంగా బోర్డింగ్ గ్రాంటులకు 28 రూపాయల నుంచి 40 రూపాయలకు పెంచడం సాధ్యం కాదని కూడా ఆయన చెప్పారు.

వెనుకబడిన వర్గాల వారికి లాండ్ల స్థలాలను గురించి ప్రస్తావిస్తూ, లాండ్ల స్థలాల కేటాయింపులో 12శాతం వారి కోసం రిజర్వు చేయబడుతుందని మంత్రి అన్నారు.

అంతకు ముందు శ్రీ వి. సీతారామారావు (సంస్థా కాంగ్రెసు) చర్చను ప్రారంభిస్తూ, వెనుకబడిన కులాల వారి ఆదాయాల విషయంలో పెక్కు దొంగ సర్టిఫికేట్లు దాఖలు చేయబడు తున్నాయని అన్నారు.

శ్రీ గౌతుంచన్నప్ప (స్వ) మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల సంక్షేమ వ్యవహారాలు చూసేందుకు జాయింట్ డైరెక్టర్ నియామకానికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వును అమలుపర్చాలని వెనుకబడిన వర్గాలకు ఉద్దేశించిన పథకాల అమలు సంగతి చూసేందుకు సచివాలయంలో ప్రత్యేక విభాగం నెలకొల్పాలని కోరారు.

వెనుకబడిన వర్గాల వారి సీట్ల రిజర్వేషన్ను, వెనుకబడిన వర్గాల కమిషన్ సిఫార్సు చేసిన విధంగా 25 శాతం నుంచి 30శాతంకు పెంచాలని ఆయన చెప్పారు.

ధరల పెరుగుదల కారణంగా, వెనుకబడిన వర్గాల తల్లిదండ్రుల కనీస ఆదాయం సవరించి 3600 నుంచి4800కు పెంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీయుతులు పి. సుబ్బయ్య (మి.క.), ఎం. వెంకట నారాయణ (కాం) తదితరులుకూడా ప్రసంగించారు.

నల్లగొండ సజీవదహనం

హైదరాబాద్, డిసెంబరు 20 : తూర్పు గోదావరి జిల్లా అమలాపురం తాలూకా పల్లంకుర్రు గ్రామంలో సంభవించిన గిట్టని ప్రమాదంలో ఒక గుడిసెకు నిప్పు అంటుకున్నది. ఒక కుటుంబంలోని నలుగురు సజీవంగాదహనమైనారు.

ఎకైజు అక్టు అనుసరించిన

సారా(యారక్ రిటైలు) దుకాణదారులకు

విజ్ఞప్తి

ఆంధ్రప్రదేశ్‌లోని (యారక్ రిటైలు) దుకాణదారుల వ్యాపార సందర్భంలో ఉత్పన్నమైన అనేక సమస్యలపట్ల మన ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రూల్ 15, 19 లు అశాస్త్రీయమని, న్యాయ విరుద్ధమనివేసిన రిట్‌ల తీర్పుపై సుప్రీంకోర్టులో అపీలు దాఖలు చేయటకు అనుమతి కోరుచున్నామని మీకు తెలిపియున్నారము. మన వ్యాపారస్థులకు శుభవార్తగా, మన సమస్యలపట్ల సుప్రీం కోర్టు వేసిన రిట్ అడ్మిటు అయినదని తెలుపుటకు సంతస పడుచున్నారము. ప్రభుత్వం అదనంగా వసూలు చేసిన అక్రమ రవాణా చార్జీలు వాపసు యివ్వమని కోరుట మన ప్రధానకోర్కె. మా సంఘ సభ్యులకు వకాల్తాలు, ఫారాలు అర్జంటుగా పోస్టు చేయుచున్నారము. యితర యావన్మంది వ్యాపారస్థులు మాకు ఉత్తరము వ్రాసిన తిరుగుటపాలో వకాల్తా ఫారములు వివరములతో పంపగలము. మన సంఘ 15వ లేదు తీర్మానానుసారంగా మన సంఘ గౌరవాధ్యక్షులు, రాజ్యాంగశాస్త్ర నిపుణులు శ్రీ ఎన్. భక్తవత్సలం, ఎం. పి., ఎల్. ఎల్. బి., సుప్రీంకోర్టు అడ్వకేటు,గొడుగుపేట, మచిలీపట్నం, (కృష్ణాజిల్లా), మన సమస్యలపట్ల రిట్ వేయుటకు త్వరలో ఢిల్లీ వెళ్లుచున్నారు.

అఖిలాంధ్ర యారక్ డీలర్ల విభాగము

గొరిపర్తి వాణిజ్యాలు, కార్యదర్శి.

ఎ, ఫ్రీబీగల్ ఎయిడ్ సొసైటీ (రిజిష్టర్డు)

గొడుగుపేట, మచిలీపట్నం (కృష్ణాజిల్లా)

సాంకేతిక ప్రగతి జరిగినా సైన్యంకర్తవ్యంలో మార్పులేదు

జనరల్ మానెక్‌షా ప్రకటన: హకీంపేటలో పెలట నావిగేటర కవాతు ప్రదర్శన

హైదరాబాద్, డిశంబరు 19: శాస్త్రీయ సాంకేతిక ప్రగతి విశేషంగా జరుగుతున్నప్పటికీ సాయుధ బలాల కర్తవ్యంలో ఏమీ మార్పు లేదని భారత సైనిక దళాల ప్రధానాధిపతి జనరల్ మేనక్‌షా నేడు పేర్కొన్నారు.

హకీంపేటలో 105వ పైలట్ల, 43వ నావిగేటర్ల శిక్షణ పూర్తి చేసినవారు జరిపిన కవాతు ప్రదర్శనలో వందనం స్వీకరించిన అనంతరము జనరల్ మేనక్‌షా ప్రసంగిస్తూ దేశం తర్వాతన యుద్ధాలలో పాల్గొని వాటిలో విజయం పొందటమే సాయుధ దళాల కర్తవ్యమనీ, సాయుధ దళాలు వోడిపోతే దేశం నాశనమవుతుందనీ, పరాజితులకు స్థానం లేదనీ అన్నారు.

'ఇక్కడ మీ తలితండ్రులు, బంధువులు ప్రియురాలిమణులు కూర్చుని మీ కవాతు ప్రదర్శన చూస్తుండడం నాకు కనిపిస్తున్నది. వారి ముఖాలలో చిమ్ములను గూర్చిన గర్వం తొణికిసలాడుతున్నది. భవిష్యత్తులో మీరు వీరందరికీ నిరాశ కల్పించే విధంగా ప్రవర్తించరనే నేను నమ్ముతున్నాను. మీ కవాతు ప్రదర్శన అద్భుతంగా ఉన్నది. నా నాయకత్వంలో పనిచేసిన పటాలం వలెనే మీ పటాలం ఉన్నది' అని జనరల్ మేనక్‌షా మెచ్చుకున్నారు.

పైలట్ ఆఫీసర్ ఎస్.కె.మార్కాండన్ నాయకత్వమున జరిగిన కవాతు ప్రదర్శనలో జనరల్ మేనక్‌షా వందనం స్వీకరించారు.

శిక్షణా కేంద్రంలో శిక్షణ అధిపతి గ్రూప్ కెప్టెన్ ఎస్. ఆర్. పోవర్ ఒక వివేదిక సమర్పిస్తూ 1969 ఆగస్టులో శిక్షణ కార్యక్రమాలు ప్రారంభించినట్లు తెలియజేశారు. జనరల్ మేనక్‌షా వంటి ప్రతిభావంతుడయిన సైన్యాధిపతినుండి శిక్షితులు తమ పతకాలను స్వీకరించి కమిషన్ పదవులను పొందటం గర్వ కారణమని అన్నారు.

ఆసియా ఆటలపోటీలు:

ఫుట్‌బాల్ పోటీలలో భారత్‌కు కాంస్యపతకం

బాంగ్‌కాక్, డిసెంబరు 21 : ఆసియా ఫుట్‌బాల్ పోటీలో భారత్ నిన్న రాత్రి జపాన్‌ను 1—0 గోలులతో వోడించి కాంస్య పతకాన్ని గెలుచుకొన్నది.

భారతీయ జట్టులోని మంజీత్‌సింగ్ ఈ గోలును సాధించాడు.

1966 ఆసియా ఆటల పోటీలో జపాన్ కాంస్య పతకాన్ని సంపాదించుకొన్నది.

బాస్కెట్ బాల్‌లో భారత్‌కు ఆరవస్థానం

బాస్కెట్‌బాల్ పోటీలో భారత్ జట్టు నిన్న తైవాన్ చేతిలో 78—53 పాయింట్లతో వోడిపోయి ఆరవస్థానాన్ని సంపాదించుకొన్నది.

బాస్కెట్ బాల్‌లో దక్షిణ కొరియాకు స్వర్ణ పతకం

బాస్కెట్‌బాల్ ఫైనల్స్‌లో దక్షిణ కొరియా జట్టు నిన్న ఇజ్రేల్‌ను 81—67 పాయింట్లతో వోడించి స్వర్ణ పతకాన్ని సంపాదించుకొన్నది.

ఇజ్రేల్ ఇంతకు ముందు ఛాంపియన్‌గా వుంటూ వచ్చింది.

స్త్రీల వాలీబాల్‌లో జపాన్‌కు స్వర్ణపతకం

స్త్రీల వాలీబాల్ ఫైనల్స్‌లో జపాన్ జట్టు నిన్న దక్షిణ కొరియాను 15—4, 15—12, 13—15, 15—9స్కోరుతో వోడించి స్వర్ణ పతకాన్ని గెలుచుకొన్నది. దక్షిణ కొరియాకు రజత పతకం, కంబోడియాకు కాంస్య పతకం లభించాయి. పురుషుల ఫుట్‌బాల్ పోటీలో ఇండోనేసియా నిన్న రాత్రి థాయ్‌లెండ్‌ను వోడించి అయిదవ స్థానాన్ని గెలుచుకొన్నది. స్కోరు 1—0.

బాస్కెట్‌బాల్ పోటీలో జపాన్ ఫిలిప్పీన్స్‌ను 76—72 పాయింట్లతో వోడించి మూడవ స్థానాన్ని సంపాదించుకొన్నది.

పిస్టల్ షూటింగ్‌లో జపాన్‌కు స్వర్ణపతకం

పిస్టల్ షూటింగ్‌లో జపాన్ జట్టుకు నిన్న స్వర్ణ పతకం లభించింది. థాయ్‌లెండ్‌కు రజత పతకం, దక్షిణ కొరియాకు కాంస్య పతకం లభించాయి.

వ్యక్తిగత పోటీలో దక్షిణ కొరియాకు చెందిన కిమ్‌యోంగ్‌బేకు స్వర్ణపతకం, జపాన్‌కు చెందిన హెకోట్షిరైషికి రజత పతకం, దక్షిణ వియత్నాంకు చెందిన క్వాన్‌గుయెన్ వాన్‌కు కాంస్య పతకం లభించాయి.

సైక్లింగ్‌లో మలేసియాకు స్వర్ణపతకం

వ్యక్తిగత సైక్లింగ్ పోటీలో మలేసియాకు చెందిన ఎంగ్‌జాగాన్ నిన్న స్వర్ణపతకాన్ని గెలుచుకొన్నాడు. జపాన్‌కుచెందినఅబేమసాటోకు రజత పతకం, దక్షిణ కొరియాకు చెందిన చోంగ్—జిన్‌జగ్‌కు కాంస్య పతకంలభించాయి.

జట్టు సైక్లింగ్ పోటీలో మలేసియాకు రజత పతకం లభించింది.ఈపోటీలో దక్షిణ కొరియాకు స్వర్ణపతకం, జపాన్‌కు కాంస్య పతకం లభించాయి.

హాకీలో భారత్ ఓటమిపై వ్యాఖ్యలు, అభిప్రాయాలు

న్యూఢిల్లీ, డిశంబరు 20 : ఆసియా హాకీ పోటీ ఫైనల్స్‌లో పాకిస్తాన్‌పై భారత్ వోడిపోవడం ఇక్కడ సహజంగా నిరుత్సాహాన్నే కల్గించింది. అయితే యువ ఆటగాండ్రు వున్న మన జట్టు చూపిన ప్రతిభ ప్రశంసలను పొందింది. భవిష్యత్తుపై దృష్టివుండే ఈ జట్టును ఎన్నిక చేయడం జరిగిందని అధికారులు పేర్కొన్నారు. వారిపై తాము వుంచిన విశ్వాసాన్ని ఆటగాండ్రు వమ్ము చేయలేదని భారత హాకీ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ అశ్వనీ కుమార్ జలంధర్‌లో ప్రకటించారు. భవిష్యత్తు కోసం పటిష్టమయిన ఏర్పాటు చేసే ఉద్దేశంతోనే ఈ జట్టులోని వారిఎన్నిక జరిగిందని ఆటగాండ్ర ఎన్నిక సంఘం అధ్యక్షుడు శ్రీ పి. ఎన్. సాప్రూ అన్నారు. నిన్నటి ఆటఅంతా కూడా మనవారుపై చేయిగానే వున్నారని అయితే దురదృష్టంచేతనే వోటమి వచ్చినదని, దీనిని గురించి నిరుత్సాహపడవలసిన పనిలేదని ఆయన అన్నారు.

మన జట్టు సమర్థవంతమయినది కాదని, అనుభవరహితమయినదని, డాక్టర్ ఎ.సి. చటర్జీ (హాకీ సమాఖ్య ఉపాధ్యక్షుడు) అన్నారు.

నిన్నటి పోటీలో భారతీయ ఫార్వర్డ్ ఆటగాండ్రు అద్వితీయంగా ఆడారని, ఒలింపిక్స్‌లో పాల్గొన్న భారత జట్టు నాయకుడు ప్రీతిపాల్ సింగ్ వ్యాఖ్యానించారు.

—:o:—

రాజమండ్రి మునిసిపల్ ప్రజారోగ్య సిబ్బంది సమ్మె

రాజమండ్రి, డిసెంబరు 20 : స్థానిక పురపాలక సంఘానికి చెందిన 500 మంది ప్రజారోగ్య సిబ్బంది మొన్న నిరవధికగా సమ్మె చేశారు. వీధులు, పాయఖానాలు శుభ్రపరచలేదు. ముఖ్యవీధులగుండా ఊరేగుతూ పురపాలక సంఘం కార్యాలయానికి వెళ్లారు. 20 మంది నిరశన దీక్ష సహించారు. వారిలో చాలమంది మహిళలు ఉన్నారు.

రెండు సంవత్సరాలుగా వారికి ప్రస్తావించిన పనీ జరుగలేదు. మంజూరు చేసిన పెంపుదల కరవుభత్యం, పరికరాల సప్లయిలకోసం వారు నిరాహార దీక్ష జరిపారు. (స్వ.వి.)

—:o:—

నందిగామ సమితి బడ్జెట్

నందిగామ, డిసెంబరు 20 : కృష్ణా జిల్లా నందిగామ సమితి సమావేశం ఇటీవల ఇక్కడ జరిగింది. సమితి బడ్జెట్‌ను బి. డి. ఒ. శ్రీ ఎం. వి.నరసింహారావు రూపొందించి ప్రతిపాదించారు. శ్రీ మక్కపాటి వెంకటేశ్వరరావు సమావేశానికి అధ్యక్షత వహించారు. బడ్జెట్‌ను ఏకగ్రీవంగా ఆమోదించారు. 1971—72 బడ్జెట్‌లో కమ్యూనికేషన్‌లకు రు. 30 వేలు, వ్యవసాయానికి రు. 5 వేలు, గ్రామీణ అంగబలానికి రు. 31 వేలు, విద్యకు రు. 704500 లు కేటాయించారు.

సరియైన దారిలో అడుగు వేయండి

మీ పంప్‌సెట్టు కష్టపడియకుండా పని చేయాలని, మీ పొలాలకు నిరంతరాయంగ నీరు పారాలని కోరుతున్నారా? అయితే, సరియైన దారిలో అడుగు వేయండి. నేడే మీ పంప్‌సెట్టుకు ఎల్ అండ్ టి(L&T)స్టార్టరు అమర్చండి. ఇది మీ పంప్‌సెట్టుకు సంపూర్ణ రక్షణ నిస్తుంది. ఎప్పుడైనా మోటరు ఓవర్‌లోడ్ అయినా, లేక, కరెంట్ వోల్టేజి తగ్గినా, ఎల్ అండ్ టి స్టార్టరు వెంటనే మోటరును కరెంట్ నుండి వేఱు చేసి అది కాలిపోకుండా కాపాడుతుంది. ఈ స్టార్టరులో అమర్చిన దట్టమైన వెండి కాంటాక్టులు ఈ స్టార్టరుకు దీర్ఘాయువును ఇస్తాయి. దీనిని తయారు చేయువారు లార్సెన్ అండ్ టూబ్రో—ఈ పేరే ఈ స్టార్టర్ నమ్మకత్వమునకు గ్యారంటీ. మీ అవసరమునకు తగినట్టుగా అన్ని రకముల స్టార్టర్లు—అనగా, డైరెక్ట్—ఆన్-లైన్, స్టార్-డెల్టా మొ॥నవి లభిస్తాయి.



స్విచ్‌గియర్ డివిషన్

లార్సెన్ అండ్ టూబ్రో లిమిటెడ్

పి. ఓ. బాక్స్ 278, బొంబాయి-1

పి. ఓ. బాక్స్ 819, కలకత్తా-16

పి. ఓ. బాక్స్ 323, న్యూ ఢిల్లీ-1

పోస్టు బ్యాగ్ 5247, మద్రాస్-2

అథరైజ్‌డు స్టాకిస్టులు:

విజయవాడ: శేఖర్ & రావ్ * సికింద్రాబాద్ యునైటెడ్ అగ్రో ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్

* అనంతపూరు: శ్రీ రామా మోటార్ & జనరల్ స్టోర్సు. * విశాఖపట్నం: యునైటెడ్ ఇంజినీరింగ్ కార్పొరేషన్

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Pradesha Press, Gandhinagar Vijayawada-3 Editor: S. Sambhu Prasad Phone: Vijayawada 5667 & 5226

కనరా బ్రేక్ డ్రమ్ములు

వేగంగా అమ్ముడవుతున్నాయి. ఎందుకంటే— అవి మేలైనవి, గొప్ప నైపుణ్యంతో చేయబడినవి.



చాలామంది కనరా బ్రేక్ డ్రమ్ములే కావాలని మరీ మరీ అడుగుతున్నారు. అవి సరిగా బ్రేకులు వేయడానికీ, బ్రేకు లైనింగులు అరిగిపోకుండా వుండడానికీ సహాయపడుతాయి.

కనరా బ్రేక్ డ్రమ్ములు కూడా—ప్రఖ్యాతి కెక్కిన, నమ్మకమైన కనరా స్ప్రింగులు, ఇతర ఆటో విడి భాగాలలాగ విశిష్టమైన లోహంతోనే తయారు చేయబడినవి. కనరా ఆటో భాగాలు జాగ్రత్తగా పరీక్షింపబడిన మంచి సరుకులతో—నియమిత విధానంలో పనిచేసే నవీనమైన లేథ్‌లమీద తయారుచేయబడినందున అవి చాలా ఖచ్చితంగా పనిచేస్తాయి. అవి ఎంత సున్నితంగా వుంటాయంటే—వాటిని అసలు యంత్ర భాగాలతో మార్చివేసినా భేదం తెలియదు.

ది కనరా వర్క్‌షాప్స్ లిమిటెడ్
కాడియర్‌హైల్ మంగళూరు-3.



CW 6076

కిర్లోస్కర్ ఎంజిను

ఒకదానిని బ్యాంక్‌లోన్ సహాయముతో తీసుకోండి



కొద్దిపాటి డబ్బును చెల్లించండి మిగిలినదానిని బ్యాంకువారు అప్పుగా తీరుస్తారు.

మీ దగ్గర్లోని కిర్లోస్కర్ వారి ఉత్పత్తుల వ్యాపారి ఈ విషయంలో మీకు మంచి చెడ్డలు చెప్పి సహాయపడును.

Kirloskar

ఉత్తమమైన డీసెల్ ఎంజిన్ల ఉత్పత్తిదారులు
కిర్లోస్కర్ ఆయిల్ ఎంజిన్స్ లిమిటెడ్
కిర్కీ, పూనా-3 (ఇండియా)

Tom & Bay/KO-7086-TL

® Registered User—Kirloskar Oil Engines Ltd., Poona-3.

డిస్ట్రిబ్యూటర్లు: కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్, 338/23, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాదు.

అధికారం పొందిన డీలర్లు: (1) శ్రీ కుమారస్వామి ఇంజనీరింగ్ కంపెనీ, మెయిన్‌రోడ్, విజయనగరం—1—మెయిన్‌రోడ్, శ్రీకాకుళం—వోల్డ్ మునిసిపల్‌ఆఫీస్‌రోడ్—విజయవాడ—మునిసిపల్‌బిల్డింగ్స్, కర్నూలు (2) శివా ఇంజనీరింగ్‌కం. స్టేషన్‌రోడ్, గుంటూరు (3) రెడ్డి అండ్ కో, రైల్వే స్టేషన్‌రోడ్, తాడిపత్రి—సుభాష్‌రోడ్ ఎక్స్‌టెంషన్స్, అనంతపూరు (4) శ్రీ వినాయక్ ఇంజనీరింగ్ కం. పెద్దియమ్మన్‌కోయిల్ వీధి, చిత్తూరు (5) విక్టరీ ట్రేడర్స్, సుబేదార్‌పేట, నెల్లూరు (6) మువాగా ఏజెన్సీస్, 17/75 నైనా. స్ట్రీటు, కడప (7) లూవాని కమర్షియల్ కార్పొరేషన్, పవర్‌పేట, ఏలూరు (8) మురళి ఏజెన్సీస్, కనిగిరి (ఒంగోలుజిల్లా) 9 వీరభద్ర ఐరన్ ఫౌండ్రీ, బసివిరెడ్డిపేట, నిడదవోలు.

డిస్ట్రిబ్యూటర్లు: సుంటి అండ్ కో., ప్రై. లిమిటెడ్, 128, మహాత్మాగాంధీరోడ్, సికింద్రాబాదు.3

అధికారం పొందిన డీలర్లు: (10) హైదరాబాద్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్, ఎం. జి. రోడ్, సికింద్రాబాద్—న్యూబస్‌స్టాండ్, మహబూబ్‌నగర్ (11) నాగార్జున ట్రేడర్స్, సుభాష్‌రోడ్, నల్గొండ (12) నలమాస కొండయ్య అండ్ కో, ఉస్మాన్‌గంజ్, కరీంనగర్ (13) తెలంగాణ ట్రేడర్స్, జైప్రకాష్‌నారాయణ్‌రోడ్, వరంగల్—స్టేషన్‌రోడ్, ఖమ్మం, (14) నిజామ్, హాల్ అగ్రికల్చరల్ ఏజన్సీస్ నేరోడ్, నిజామాబాద్, (15) సాగర్ ఏజెన్సీస్, బస్‌స్టాండ్ బిల్డింగు, నిర్మల్ (16) మంజీర అండ్ కో, మెయిన్ రోడ్, బంగారెడ్డి,